RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 143 | బుధవారం, జూలై 10, 2024 | పేజీలు : 4

## రీసర్వే పేరుతో భూములను కబ్జా చేశారు: ప్రత్తిపాటి

అమరావతి: గత ప్రభుత్వంలో భూముల రీసర్వే, చట్టంలో లొసుగులతో భూములను వైసిపి నేతలు కాజేశారని టిడిపి నేత ప్రత్తిపాటి పుల్లారావు విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి నేతల భూ అక్రమాలపై సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బినామీలను అడ్డం పెట్టుకొని విలువైన ప్రభుత్వ, ప్రైవేటు భూములను కొట్టేశారని ఆరోపణలు చేశారు. సిఎం నుంచి సిఎస్‌తో పాటు వైసిపి నేతలు కుమ్మక్కై వేల ఎకరాలు దోచుకున్నారని ప్రతిపాటి ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన సొంత కంపెనీలకు వేల ఎకరాలు కట్టబెట్టారని, విశాఖపట్నం, ఉత్తరాంధ్రలో 40 వేల ఎకరాల భూములను కొట్టేశారని దుయ్యబట్టారు.

## 14 ఉత్పత్తుల అమ్మకాలు నిలిపివేశాం: పతంజలి

న్యూఢిల్లీ: ఉత్తరాఖండ్ రాష్ట్ర లైసెన్సింగ్ శాఖ తయారీ లైసెన్సులు సస్పెండ్ చేసిన 14 ఉత్పత్తుల అమ్మకాలను




నిలిపివేసినట్లు పతంజలి ఆయుర్వేద కంపెనీ మంగళవారం సుప్రీంకోర్టుకు తెలియచేసింది. ఈ ఉత్పత్తులను ఉపసంహరించాలని 5,606 ఫ్రాంచైస్ స్టోర్లకు ఆదేశాలు జారీచేసినట్లు జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనానికి పతంజలి ఆయుర్వేద కంపెనీ వివరించింది. ఈ 14 ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపార ప్రకటనలను అన్ని రూపాలలో ఉపసంహరించాలని కూడా మీడియా సంస్థలను ఆదేశించినట్లు కంపెనీ విన్నవించింది. ఈ 14 ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపార ప్రకటనలను ఉపసంహరించడానికి మీడియా సంస్థలు అంగీకరిస్తూ వాటిని ఉపసంహరించాయా వంటి వివరాలతో రెండు వారాలలో ఒకఅఫిడవిట్‌ను సమర్పించాలని పతంజలి ఆయుర్వేద కంపెనీని కోర్టు ఆదేశిస్తూ కేసు తదుపరి విచారణను జులై 30వ తేదీకి వాయిదా వేసింది. కొవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియను, నవీన వైద్య విధానాలను కించపరుస్తూ పతంజలి ఆయుర్వేద కంపెనీ చేస్తున్న ప్రచారానికి వ్యతిరేకంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. పతంజలి ఆయుర్వేద లిమిటెడ్, దివ్య ఫార్మసీకి చెందిన 14 ఉత్పత్తుల తయారీ లైసెన్సులను సస్పెండ్ చేసినట్లు ఉత్తరాఖండ్ స్టేట్ లైసెన్సింగ్ అథారిటీ గతంలోనే సుప్రీంకోర్టుకు తెలిపింది. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాపార ప్రకటనల కేసులో యోగా గురు రాందేవ్, ఆయన అనుచరుడు బాలకృష్ణ, పతంజలి ఆయుర్వేద లిమిటెడ్‌పై దాఖలైన కోర్టు ధిక్కరణ కేసుపై సుప్రీంకోర్టు మే 14న తన తీర్పును రిజర్వ్ చేసింది.

## నీట్-యుజి లీక్ కేసు:

## పాట్నాకు చెందిన మరో ఇద్దరు వ్యక్తులు...



# అరెస్టు

న్యూఢిల్లీ: నీట్-యుజి పేపర్ లీకేజీకి సంబంధించి సిబిఐ పాట్నాకు చెందిన అభ్యర్థితో సహా మరో ఇద్దరిని అరెస్టు చేసింది. దీంతో ఏజెన్సీ అరెస్టు చేసిన వారి సంఖ్య 11కి చేరుకుందని అధికారులు మంగళవారం తెలిపారు. నలందకు చెందిన నీట్-యుజి ఆశించిన సన్నీ, గయకు చెందిన మరో అభ్యర్థి రంజిత్ కుమార్ తండ్రిని అరెస్టు చేసినట్లు వారు తెలిపారు. బీహార్ నీట్-యుజి పేపర్ లీక్ కేసులో గుజరాత్‌లోని లాతూర్, గోద్రాలలో అవకతవకలకు సంబంధించి ఒక్కొక్కరిని, సాధారణ కుట్రకు సంబంధించి డెహ్రాడూన్‌కు చెందిన ఒకరిని సిబిఐ ఇప్పటివరకు ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు.
బీహార్ నీట్-యుజి పేపర్ లీక్ కేసులో గుజరాత్‌లోని లాతూర్ , గోద్రాలలో అవకతవకలకు సంబంధించి ఒక్కొక్కరిని, సాధారణ కుట్రకు సంబంధించి డెహ్రాడూన్‌కు చెందిన ఒకరిని సిబిఐ ఇప్పటివరకు ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. మెడికల్ ప్రవేశ పరీక్షలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టిన సిబిఐ ఆరు ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసింది. బీహార్‌లోని ఎఫ్ఐఆర్ పేపర్ లీకేజీకి సంబంధించినది కాగా, గుజరాత్, రాజస్థాన్ మరియు మహారాష్ట్రలకు చెందిన మిగిలినవి అభ్యర్థులను మోసగించడం మరియు మోసం చేయడంతో ముడిపడి ఉన్నాయి. ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలలో ఎంబిబిఎస్, బిడిఎస్, ఆయుష్ మరియు ఇతర సంబంధిత కోర్సులలో ప్రవేశాల కోసం ఎన్ టిఏ ద్వారా నీట్ -యుజి నిర్వహిస్తారు. ఈ ఏడాది మే 5న విదేశాల్లో 14 సహా 571 నగరాల్లోని 4,750 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. 23 లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు.

## మహబూబ్‌నగర్‌లో వివిధ అభివృద్ధి పనులకు...

# రేవంత్ శంకుస్థాపన



మహబూబ్ నగర్: వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ కలెక్టరేట్ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కలు నాటారు. మహబూబ్ నగర్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మహబూబ్ నగర్ జిల్లాలో మొత్తం 396.09 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా రూ.353.66 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.10 కోట్లతో బాలికల హాస్టల్ నిర్మాణం, దేవరకద్రలో రూ.6.10కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం, మహబూబ్ నగర్ రూరల్ లో రూ.3.25 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం, గండీడ్ లో రూ.6.20 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం, పాలమూరు యూనివర్సిటీలో రూ.13.44 కోట్లతో టిపి, అకాడామిక్ బ్లాక్, గ్యాలరీ పనులు, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.37.87 కోట్లతో సిసి రోడ్లు, స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.276.80 కోట్లతో ఎస్ టిపి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.


## రైతులకు గుడ్ న్యూస్...

# 2 రోజుల్లో రుణమాఫీ మార్గదర్శకాలు

**హైదరాబాద్: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ రెండు రోజుల్లో రూ. 2 లక్షల రుణమాఫీ పై మార్గదర్శకాలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ రుణమాఫీకి 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు కటాఫ్ తేదీని నిర్ణయించినట్లు తెలిపారు. రుణమాఫీ కోసం రూ. 31 వేల కోట్లు అవసరమని కేబినెట్ ప్రాథమిక అంచనా. రైతు భరోసాపై ఖమ్మం నుంచి అభిప్రాయాల సేకరణ ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. రైతు భరోసా విధివిధానాల కోసం ప్రభుత్వం ఇటీవలే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. త్వరలోనే ఈ కమిటీ కీలక రిపోర్టును ప్రభుత్వానికి అందజేయనున్నది.**



## జాబ్ క్యాలెండర్ ఎందుకు ప్రకటించలేదు: కెటిఆర్



హైదరాబాద్: పార్టీ ఫిరాయింపులు కాంగ్రెస్ ప్రారంభించిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. ఆయారాం, గయారం సంస్కృతికి శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు. మంగళవారం బిఆర్ఎస్ భవన్ నుంచి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు మర్చిపోయి ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలను చేర్చుకుందని విమర్శించారు. గోవా, కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు చేశారని, ఇప్పుడు తెలంగాణాలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కాంగ్రెస్ పార్టీలోకి ఎలా చేర్చుకుంటున్నారని ప్రశ్నించారు.




## అనుబంధ చార్జిషీట్‌పై

# కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు

న్యూఢిల్లీ: ఎక్సైజ్ పాలసీతో ముడిపడిన మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన ఏడవ అనుబంధ చార్జిషీట్‌ను ఢిల్లీ కోర్టు మంగళవారం పరిగణనలోకి తీసుకుంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీని నిందితులుగా అనుబంధ చార్జిషీట్‌లో పేర్కొంది. ఏడవ అనుబంధ చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న పత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా జులై 12న కోర్టులో హాజరుకావాలని ఆదేశిస్తూ కేజ్రీవాల్‌కు సమన్లు జారీచేశారు.

## పుతిన్‌తో మోడీ ఆలింగనం....

# తీవ్రంగా స్పందించిన జెలెన్‌స్కీ



న్యూఢిల్లీ: రష్యాలో రెండు రోజుల పర్యటన కోసం భారత ప్రధాని నరేంద్రమోడీ సోమవారం మాస్కోకు చేరుకున్నారు. ఆయనకు రష్యా అధ్యక్షుడు పుతిన్ నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా పుతిన్ మోడీకి ప్రత్యేకంగా ఆతిథ్యమిచ్చారు. వీరిద్దరూ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ పరిణామాలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా స్పందించారు. పుతిన్‌తో మోడీ భేటీ తమను తీవ్రంగా నిరాశపర్చిందని, ఇది వినాశనకరమైన దెబ్బని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. మాస్కో బయట నొవొ ఒగారియోవో లో అధికార నివాసభవనంలో సోమవారం వీరిరువురూ భేటీ అయ్యారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా భారీ దాడి ప్రారంభించిన తరువాత మోడీ రష్యా పర్యటించడం ఇదే మొదటిసారి. గత నెల జి7 దేశాల సదస్సులో మోడీతో భేటీ అయిన జెలెన్‌స్కీ తన ఎక్స్ పోస్ట్‌లో ఇప్పుడు పుతిన్, మోడీ భేటీ కావడం శాంతి ప్రయత్నాలకు భంగం కలిగించేదిగా వ్యాఖ్యానించారు. నిరాశతోపాటు వినాశనకరమైన పరిణామంగా నిరసన తెలిపారు. "ఉక్రెయిన్‌లో సోమవారం రష్యా జరిపిన క్షిపణి దాడిలో 37 మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. 13 మంది పిల్లలు సహా 170 మంది గాయపడ్డారు. ఆ వెంటనే మరో చిన్నారుల ఆస్పత్రిపై రష్యా క్షిపణి విరుచుకుపడింది. ఎంతోమంది శిథిలాల కింద సమాధి అయ్యారు.

# పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

## - రెడ్ అలర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ

న్యూఢిల్లీ: ముంబైలో భారీ వర్షాల దెబ్బకు జనజీవనం పూర్తిగా స్తంభించిన విషయం తెలిసిందే. ఇప్పుడు రానున్న 24గంటల్లో భారీ వర్షాలు, కుంభవృష్టి కురిసే అవకాశం ఉందని గోవా, కర్ణాటక, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్‌ల్లో బారత వాతావరణశాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. అస్సాం, మేఘాలయాల్లో ఆరెంజ్ అలర్ట్‌ను ప్రకటించింది. జులై 12న పశ్చిమబెంగాల్, సిక్కిమ్‌లలో భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. బీహార్‌లో రానున్న మూడు రోజులూ వానలు పడతాయని, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్‌ల్లో జులై 11 వరకు పరిస్థితిలో మార్పు ఉండక పోవచ్చని అంచనా వేసింది. జులై 12న హర్యానా, జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో కూడా జడివానలు కురియ వచ్చని పేర్కొంది. ముంబైలో పాఠశాలలకు మంగళవారం బీఎంసీ సెలవు ప్రకటించింది. పుణెలో కూడా 12వ తరగతి వరకు విద్యాసంస్థలు పనిచేయవు. రాయగఢ్‌లో



పలు ప్రాంతాలు జలమయం కావడంతో కాలేజీలు, పాఠశాలలు మూసివేశారు. పాల్ఘర్, థానే, నాసిక్, జల్‌గావ్, అహ్మద్‌నగర్, కొల్హాపూర్, షోలాపూర్, సింగ్లి, ఔరంగాబాద్, జల్నా, అమరావతి, చంద్రపూర్, గడ్చిరౌలిలో మంగళవారం వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

## సంపాదకీయం

### మానవీయ ఉద్యమాల...

# 'దండోరా'

నేడు భారతదేశ రాజకీయాలను ప్రభావితం చేసేంతలా ఓ మహాశక్తిగా తయారైంది. తరతరాలుగా ఓడిపోతున్న జాతిని గెలిపించడానికి జరుగుతున్న మాదిగ దండోరా పోరాటానికి మూడు దశాబ్దాలు కావస్తుంది. అయినా ఎప్పటికీ నిత్య చైతన్యంతో, రెట్టింపు ఉత్సాహంతో ఉద్యమం కొత్త పంథాను అందుకుంటూ ఎదుగుతుందే తప్పా... ఎక్కడా తగ్గడం లేదు. ఓ న్యాయమైన డిమాండ్ కోసం మూడు దశాబ్దాలుగా అలుపు లేకుండా కృషి చేస్తున్నది. తెలుగు రాష్ట్రాల్లో మాదిగలను విస్మరిస్తే... ఆ రాజకీయ పార్టీలకు పరాభవం తప్పని పరిస్థితులు నెలకొనేలా ఓ స్పష్టమైన సిద్ధాంతంతో మాదిగ దండోరా ఉద్యమం సాగుతోంది. ఎస్సీల్లో ఉన్న ఉపకులాలను వర్గీకరించి అందులో మెజారిటీగా ఉన్న మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమం సాగుతున్నది. మాదిగ దండోరా ఉద్యమం మాదిగ కులాల కేంద్రంగా ప్రారంభమైనప్పటికీ..అనేక మానవీయ ఉద్యమాలకు అండగా నిలిచింది. దీని స్ఫూర్తితో వివిధ సామాజిక ఉద్యమాలు మొదలయ్యాయి. దండోరా ఉద్యమం తెచ్చిన చైతన్యం అనేక ప్రజా ఉద్యమాలకు ఆదర్శంగా నిలిచింది. అనేక ప్రశ్నలు, పోరాట రూపాలతో ప్రభుత్వాలను దిగివచ్చేలా చేసింది. ఉదాహరణకు వైఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత వైద్యం చేయాలనే దృక్పథంతో మంద కృష్ణ మాదిగ దండోరా ఆధ్వర్యంలో చేసిన ఉద్యమ ఫలితమే నేటి ఆరోగ్య శ్రీ పథకం అమలు కావడం. వికలాంగుల కోసం కొట్లాడి.. వారికి పింఛన్ పెంపు చేయాలనే డిమాండ్‌తో జరిగిన ఉద్యమ నినాదంతో ఆనాడు వికలాంగులకు 500ల పింఛన్ పెంచి నేడు అది తెలంగాణలో 4 వేలకు చేరగా... మొన్నటి ఆంధ్రప్రదేశ్ కొత్త ప్రభుత్వం వికలాంగులకు 7 వేలకు పింఛన్ పెంచి అందజేస్తుంది. ఇలా ఒక్కటి రెండు కాదు ఎక్కడ అన్యాయం జరిగినా మొదటగా నినదించే గొంతుకగా దండోరా కృషి చేస్తుంది. అనేక కుల, సామాజిక సంఘాలకు దండోరా ఉద్యమమే ప్రేరణగా చెప్పవచ్చు. బీసీలలో ఎవరి వాటా ఎలా అనుభవిస్తున్నారో అలాగే ఎస్సీల్లో ఏబీసీడీ వర్గీకరణ చేసి న్యాయం చేయాలనే డిమాండుతో మూడు దశాబ్దాలుగా పోరాటం సాగుతున్నది. 2000ల సంవత్సరం నుంచి 2004 మధ్యలో చంద్రబాబు ప్రభుత్వం హయంలో ఎస్సీ వర్గీకరణ తెలుగు రాష్ట్రంలో అమలులో ఉంది. ఫలితంగా మాదిగలు అనేక సంఖ్యలో వేల మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందగలిగారు. 2004 తర్వాత కేంద్రంలో ఇటు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన యుపీఏ ప్రభుత్వం వర్గీకరణపై మాట మారుస్తూ కాలయాపన చేస్తూ వచ్చాయి. మాదిగల ఆకాంక్షే అంతిమ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ బలమైన చైతన్యంతో ఉద్యమిస్తున్న ఫలితంగా ప్రతీ రాజకీయ పార్టీ ఇప్పుడు మాదిగల నినాదాన్ని ఎత్తుకోకపోతే మనుగడ సాధ్యం కాని పరిస్థితి. మందకృష్ణ మాదిగ ప్రచారం సైతం ఏపీ రాజకీయాలలో కలిసివచ్చి ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చింది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా పదవి స్వీకరించగానే పింఛన్లు పెంచి అందజేశారు. అలాగే ఓ మాదిగ మహిళ వనితను హోంమంత్రిగా గౌరవించేలా చేయడంలో మందకృష్ణ మాదిగ కృషి ఉందనే చెప్పొచ్చు. తెలంగాణలోనూ మందకృష్ణ మాదిగ ఉద్యమం వల్ల ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సంగతి తెలిసిందే. అలాగే తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన మోడీ సర్కార్ పదేళ్లు అయినా చేయకపోవడంతో అనేక సభలు, సమావేశాలతో హెచ్చరించడం జరిగింది. కాగా గత కొన్ని నెలల క్రితం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన మాదిగల సమావేశంలో ఏకంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. ఆ జన ప్రభంజనాన్ని చూసి .. మోడీనే ఒక్కింత ఆశ్చర్యం వ్యక్తం చేశారంటే... మాదిగల ఆకాంక్షకు సాక్ష్యంలా ఆ సభ మారింది. మందకృష్ణను ఓ పెద్ద నాయకునిగా మోడీ వర్ణించాడంటే ఆ సామాజిక ఉద్యమం ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఏ రాజకీయ అండదండలు లేకుండా కేవలం తరతరాలుగా అణచివేతకు గురవుతున్న తమకు సమాజంలో సామాజిక సమానత్వం దక్కాలనే బలమైన ఆకాంక్షే.. నేడు ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రుల చేత మాదిగ నినాదాన్ని సమర్థించేలా చేస్తోంది. రాజకీయంగా అణచివేతకు గురవుతున్న మాదిగల పక్షాన బలమైన గొంతుకగా మారి రాజకీయ వాటాకోసం కృషి చేయడంతోనే మాదిగలకు ఆయా రాజకీయ పార్టీలు మద్దతుగా నిలుస్తున్నాయి. ఎక్కడా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా... సామాజిక ఉద్యమాలకు దండోరా అండగా నిలుస్తుంది. ఓ వైపు జాతి ప్రయోజనాల కోసం ఉద్యమిస్తూనే సామాజిక, ఆర్థిక అసమానతల ఉద్యమాలకు దిక్సూచిగా నిలుస్తుంది. సామాజిక సమానత్వానికి దూరంగా ఉన్న మాదిగలు, మాదిగ ఉపకులాల వారికి ఎవరి జనాభాకు తగ్గట్టు వారికి రిజర్వేషన్లు కల్పించి మాదిగల సుదీర్ఘమైన ఆకాంక్షను నెరవేర్చుకోవడానికి సమిష్టిగా కదలాల్సిన అవసరం ఉంది.

## మండలంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**శామీర్ పేట, (గరుడ వార్త) :** మండలంలో ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రం శామీర్ పేట, తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ లో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శామీర్ పేటలోని వైయస్సార్ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షుడు వైఎస్ గౌడ్ ఆధ్వర్యంలో బాల్ రాజ్ గౌడ్, మహేందర్ యాదవ్ అశోక్, కిషోర్ యాదవ్, బిక్షపతి, ముజీబ్, రామ్ రెడ్డి, నరసింహారెడ్డి, ఆంజనేయులు, ఇందిర వైయస్సార్ విగ్రహానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి శామీర్ పేట మండల మాజీ జెడ్పీటీసీ బాలేష్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మాట తప్పని, మడమ తిప్పని, మహానేత డాక్టర్ వైయస్సార్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి అనేక అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప మహానుభావుడు అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, విద్యుత్ బకాయిలు మాఫీ, రైతులకు రుణాలు మాఫీ, రైతులకు సరైన సమయంలో సబ్సిడీ పై విత్తనాలు అండించిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. మహిళలకు పావుల వడ్డీకి రుణాలు, వృద్ధులకు, వితంతులకు ప్రతి నెల రూ.200 పింఛన్, వికలాంగులకు రూ. 500 పింఛన్, అభయ హస్తం కింద 60 సంవత్సరాలు నిండిన మహిళలకు పింఛన్లు అందించినారని చెప్పారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులు చేపట్టి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించినారన్నారు. 108 అత్యవసర అంబులెన్స్‌లు ఏర్పాటు చేసి వందలాదిమంది నిరుపేదల ప్రాణాలు కాపాడిన ఘనత వైఎస్ఆర్ కే దక్కుతుందన్నారు. 104 అంబులెన్సు ఏర్పాటు చేసి ప్రతి నెల రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో నిరుపేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి నిరుపేదలు పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే విధంగా అవకాశం కల్పించిన ఘనత ఆయనదే అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లక్షలాదిమంది నిరుపేదలకు కోట్లాది రూపాయలు అందించారని చెప్పారు. రాష్ట్రంలో అవసరం ఉన్న చోట ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేసినారన్నారు. ప్రతి విద్యార్థి గొప్ప చదువులు చదివి కలెక్టర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, ఇంకా తదితర రంగాలలో రాణించాలని ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టినారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంతో రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలకు ఇండ్లు కట్టించి సొంతింటి కల నెరవేర్చిన ఘనత వైయస్సార్ జై అన్నారు. రాష్ట్రంలోని అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు అందించారని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి ఇంగ్లీష్ మీడియాని ప్రారంభించారని తెలిపారు. మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించినారని, మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించినారని చెప్పారు. నిరుద్యోగ యువతకు లక్షలాదిమందికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించినారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు కార్పొరేషన్ లోన్లు అందించినారన్నారు. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ను నిర్మించినారని, ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసినారని చెప్పారు. మెట్రో రైలు ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శంకర్ గౌడ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వలందాస్ మురళి గౌడ్, కందాల రాము, తిగ్గుళ్ళ మురళి గౌడ్, పెండం లక్ష్మీనారాయణ, నానిగల్ల హరిగోపాల్, చిర్రబోయిన రామచందర్ యాదవ్, ఏల్లేంకి భారతమ్మ, భీమిడి అక్షిత, తిగ్గుళ్ల దర్శన్ గౌడ్, సుతారిగూడెం దుర్గయ్య, బాణాల జనార్ధన్ రెడ్డి, సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, గట్టు ప్రదీప్ కుమార్, కౌకుర్ లక్ష్మణ, మధుసూధన్ రెడ్డి, బాణాల భూపాల్ రెడ్డి, చింతల మనోహర్ రెడ్డి, గొడుగు బాలకృష్ణ, చింతల బల్వంత్ రెడ్డి, మోటే నరేష్, కట్ట హర్ష రెడ్డి, తూంకుంట నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువు లోగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

హైదరాబాద్: మహిళా శక్తి కింద ఆర్థికంగా మహిళలు నిలదొక్కుకునేలా చర్యలు పెండింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు పూర్తి చేయాలి. విద్యార్థుల ఏకరూప దుస్తులు, పాఠ్యాంశ పుస్తకాల పంపిణీ పూర్తి సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం దిశగా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, వానకాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ. వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు అవసరమైన మేర మొక్కలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్ లలో మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించాలని, గతంలో నాటిన మొక్కలలో చనిపోయిన మొక్కలను రిప్లేస్ చేయాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మహిళా శక్తి కార్యక్రమంలో ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదుక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు , మహిళా సంఘాల చే విద్యార్థుల ఏకరూప దుస్తులు కుట్టడం నిర్వహించామని, ప్రస్తుతం క్యాంటీన్లు, మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 936 నూతన మీ సేవా కేంద్రాల ఏర్పాటు చెయ్యాల్సిన అవసరం ఉందని, వీటిలో వీలైనంత మేర మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేయాలని, ఆసక్తి , అర్హత గల మహిళల గుర్తింపు, వారి శిక్షణ, రూ. 2.5 లక్షల బ్యాంకు లింకేజ్ రుణం వంటి అంశాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సిఎస్ అన్నారు.

జిల్లాలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే అమ్మ క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని, క్యాంటిన్ లలో నాణ్యమైన పదార్థాలు వినియోగించాలని సూచించారు. మహిళా శక్తి కింద ఇతర వినూత్న కార్యక్రమాలను అమలు చేసేందుకు సలహాలు సూచనలు ఉంటే ప్రభుత్వానికి అందజేయాలని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ, మెప్మా ల ద్వారా ప్రత్యేక డ్రైవ్ చేపట్టి వీలైనంత మేర మహిళలను మహిళ సంఘాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర నూతన మహిళా సంఘాల ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా సంఘాల జిల్లా సమాఖ్య సమావేశం, మండల సమాఖ్య సమావేశాలు రెగ్యులర్గా నిర్వహించాలని ఆదేశించారు. స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని, ఆ రుణాలతో మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల చివరి దశ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి రెండవ జత ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ పూర్తి చేయాలని అన్నారు.

వానకాలం ప్రారంభమై మంచి వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంటల సాగు పెరుగుతుందని, రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. విత్తనాల లభ్యత అంశాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని అన్నారు. రైతు భరోసా వర్క్ షాప్ లో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తిచేయాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మల్లేరియా కేసుల వ్యాప్తి అరికట్టాలని, స్థానిక సంస్థల అధికారులు పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామాలు, పట్టణాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. పెండింగ్ ధరణి దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లా స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ





**శామీర్ పేట, (గరుడ వార్త) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ఓడిబియ్యము సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఇబ్రహీంపట్నం కు చెందిన పెర్క రుద్రాంశ్ జన్మదినం సందర్భంగా తల్లిదండ్రులు పెర్క శ్రీనివాస్-సంతోష దంపతులు, వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో రాష్ట్రస్థాయి విద్యార్థుల ఎంపిక ప్రారంభం





**శామీర్ పేట, (గరుడ వార్త) :** తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో రాష్ట్రస్థాయి నాలుగవ తరగతి విద్యార్థులకు ఎంపిక పోటీలను సోమవారం ప్రారంభించారు. శామీర్ పేట మండలం తూముకుంట పరిధిలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో వివిధ జిల్లాలలోని విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు స్పోర్ట్స్ స్కూల్ లలో నాలుగో తరగతి లో చేరుతారని నిర్వాహకులు చెప్పారు. సోమవారం కొమరం భీమ్, పెద్దపల్లి, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, అదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందిన బాల బాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్కూల్ ఓ ఎస్ డి, వివిధ జిల్లాల పీడీలు, పీఈటీలు, కోచులు పాల్గొన్నారు.

## పేపర్ బ్యాలెట్‌లు, వ్యక్తిగతంగా ఓటింగ్ మెకానిజమ్‌లను సమర్థించిన ఎలాన్ మస్క్

శాన్‌ఫ్రాన్సిస్కో: అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్‌లో జరగనున్నాయి. దీనికి ముందు టెస్లా, స్పేస్‌ఎక్స్ సిఈవో అయిన ఎలాన్ మస్క్ మంగళవారం మళ్లీ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవిఎం) సమస్యను లేవనెత్తారు, పేపర్ బ్యాలెట్‌లు, వ్యక్తిగతంగా ఓటింగ్ మెకానిజమ్‌లను సమర్థించారు.

'ఎక్స్' సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లో ఒక పోస్ట్‌లో, టెక్ బిలియనీర్, "ఈవిఎంలు, మెయిల్ చేసినవి ఏవైనా చాలా ప్రమాదకరం" అని అన్నారు."పేపర్ బ్యాలెట్‌లను, వ్యక్తిగతంగా ఓటు వేయడాన్ని మాత్రమే మనము తప్పనిసరి చేయాలి" అని ఎక్స్ యజమాని ఈవిఎంల గురించి కొన్ని అమెరికా ఆధారిత వార్తలను ప్రదర్శిస్తూ తెలిపారు. అయినా చాలా మంది ఎక్స్ వినియోగదారులు అతడి సిద్ధాంతానికి మద్దతు ఇవ్వలేదు.

## విద్యా సమస్యలపై ఏబీవీపీ రాజీలేని పోరాటం

### – హుస్నాబాద్‌లో ఘనంగా ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**హుస్నాబాద్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ మరియు జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు స్థానిక గాంధీ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ చేసి అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య మాట్లాడుతూ కేవలం 5 మందితో మొదలై జాతీయవాద భావాలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" 76వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అని. జ్ఞానం శీలం ఏకత పరిషత్ ప్రత్యేక అంటూ, క్షణం క్షణం మా కణం కణం భారతమాతకే సమర్పణం, జనంలోని జ్యోతులం జాతికొరకు వెలుగుదాం అంటూ, దేశంలో విద్యార్థి సమస్యలే కాకుండా, విపత్తులు సంబవించినప్పుడు కూడా ముందుంటూ దేశ పునరనిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అలాగే విద్యార్థి పరిషత్ ఆవిర్భావం రోజునే జాతీయ విద్యార్థి దినోత్సవం గా జరుపుకుంటాం. పూర్వ, ప్రస్తుత విద్యార్థి పరిషత్ సభ్యులకు జాతీయవాద విద్యార్థి కుటుంబసభ్యులకు 76వ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" ఆవిర్భావ దినోత్సవం మరియు "జాతీయ విద్యార్థి దినోత్సవ" శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి రాకేష్, నగర ఉపాధ్యక్షులు రాజేష్, రాజు నగర సంయుక్త కార్యదర్శి చరణ్, రాహుల్, కన్వీనర్ సంతోష్, సోషల్ మీడియా కన్వీనర్ భాను, మనిదీప్, కావ్య, సాహిత్య, సంజయ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

=====================================

## జెడ్పీ ఎదుట ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి

### – జెడ్పీ సమావేశానికి పాదయాత్రగా తరలివచ్చిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు

అనంతపురం: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , హిందూపురం పార్లమెంట్ ఎంపీ పార్థసారథి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ , ఎమ్మెల్యే లు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు, జేసి అస్మిత్ రెడ్డి, శ్రావణి, ఎమ్ ఎస్ రాజు, దగ్గుపాటి ప్రసాద్ , గుమ్మనూరు జయరాం, కందికుంట వెంకట ప్రసాద్ ,తదితరులు హాజరయ్యారు. ముందుగా అనంతపురం ఆర్ అండ్ బి కార్యాలయం నుంచి జిల్లా పరిషత్ వరకు టిడిపి ఎమ్మెల్యేలు పాదయాత్రగా తరలివచ్చారు. అక్కడే ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో టీడీపీ ప్రభుత్వం సామాజిక పింఛన్లు పెంపు పై హర్షం వ్యక్తం చేస్తూ సభ తీర్మానం చేసింది. అలాగే గుడి బండ జెడ్పీటీసీ నీ అవమాన పర్చిన జెడ్పీ డిప్యూటీ సీఈఓ లలితా బాయి పై చర్యలు తీసుకోవాలని సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేస్తూ ఆమోదం తెలిపారు.

=====================

## చెలరేగుతున్న గ్రామ సింహాలు పలువురు చిన్నారులకు గాయాలు

**శిరివెళ్ల:** మండల కేంద్రంలోని పలు కాలనీలలో గ్రామ సింహాలు చెలరేగిపోతున్నాయని బాధ్యత కాలనీ ప్రజలు ఆందోళన వ్యక్తం సుమారు గత పది రోజుల నుండి గ్రామంలో కుక్కలు చెలరేగిపోయి చిన్నారులపై దాడి చేస్తుండడంతో తల్లిదండ్రులు చిన్నారులను బయటికి పంపాలంటేనే దడుసుకుంటున్నట్లు ఇంటిముందు ఆడుకుంటున్న చిన్నారులను సైతం వదలకుండా వీధి కుక్కలు కాటు వేస్తున్నట్లు సాలాదిపేట కాలనీకి చెందినటువంటి గంటా రామకృష్ణ గంటా సుభాషిని దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు రెండు సంవత్సరాల మహాలక్ష్మి అను తమ చిన్నారిని కుక్కలు విచక్షణ రహితంగా కడిచి గాయపరిచి కాలనీలో ప్రజలు భయాందోళన వ్యక్తం చేశారని అన్నారు. సలాదిపేట సాయిబాబా నగర్ బలిజపేట ఎస్సీ కాలనీ రంపం కోత మిషన్ ఏరియా, ముబారక్ పేట పసుల పేట ప్రధాన రహదారి ఇతర కాలనీలలో వీధి కుక్కలు అధికంగా దాడి చేస్తే ప్రజలను గాయాపరుస్తున్నట్లు తెలిపారు. కుక్కల దాడిలో పలువురు చిన్నారుల తోటిలో ప్రాణాపాయం నుండి బయటపడినట్లు బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. పలువురు చిన్నారులకు గాయాలు కావడంతో వైద్య సేవలు కొనసాగుతున్నాయని అన్నారు. పలు కాలనీలలో డేంజర్ బెల్ మోగిస్తున్న వీధి కుక్కల దాడులనుండి ప్రజలను కాపాడాలని వాటి బెడదను తగ్గించాలని గ్రామపంచాయతీ అధికారులు పాలకులు కుక్కలను సమీప పశువైద్యశాలకు కుక్కలను తీసుకువెళ్లి టూబెక్టమి ఆపరేషన్ తో పాటు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ కుక్కలకు వేపించాలని శిరివెళ్ల గ్రామస్తులు సూచించారు.

==================================

## సందిగ్ధంలో మెడికల్ కాలేజీ

**వరంగల్:** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో వైద్య కళాశాల ఏర్పాటు కోసం గత ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవతో మెడికల్ కళాశాల ఏర్పాటుకు జీవో నెంబర్ 83 ను విడుదల చేస్తూ 180 కోట్లు మంజూరు చేసింది. గత ప్రభుత్వంలో ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ రావు మెడికల్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయితే భవన నిర్మాణాలు దాదాపు పూర్తి దశకు చేరుకోవడంతో ఈ సంవత్సరం మెడికల్ కళాశాలలో వైద్య విద్య ప్రారంభమవుతుందని అందరు అనుకున్నారు. కానీ ఇంకా నేషనల్ మెడికల్ కమిషన్ ద్వారా అనుమతులు రాకపోవడంతో ప్రస్తుతం వైద్య విద్య ప్రారంభం అవుతుందో లేదో అన్న సందీగ్దత నెలకొంది.

======================

## మోడల్ స్కూల్ విద్యార్థులకు అస్వస్థత


**మెదక్:** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ లో విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. ఉదయం అల్పాహారం దొడ్డు ఉప్మా సేవించిన విద్యార్థులు ఒక్కొక్కరుగా వాంతులు చేసుకోవడంతో 20 మంది విద్యార్థులను రామయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముగ్గురికి తీవ్రస్వస్థత కాగా మరో 17 మందికి స్వల్ప అస్తత గురయ్యారు వారిని పరీక్షించిన వైద్య బృందం తిరిగి పంపించారు ముగ్గురు మాత్రం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు మరో 20 మంది విద్యార్థులు తమకు కళ్ళు తిరుగుతున్నాయంటూ తెలియడంతో వారిని కూడా సిబ్బంది ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆసుపత్రికి చేరుకొని విద్యార్థులను పరామర్శించారు.

# బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక....



గ్రామదేవతల పూజలకు ఉద్దేశిత మైనది, తెలుగు జానపదుల సంస్కృతిక వైభవానికి ఉత్తుంగ శిఖరంలా నిలుస్తున్నది బోనాల పండుగ. ఇది తెలంగాణ సాంప్రదాయాల ప్రత్యేకతను, విశిష్టతను చాటిచెప్పే పండగ. జూలై లేదా ఆగస్టు మాసంలో వచ్చే ఆషాడం వచ్చిందంటే, తెలంగాణ లోని అన్ని ప్రాంతాలలో జాతర సందడి నెలకొంటుంది. ఎక్కడ చూసినా భక్తిశ్రద్ధలతో మహిళలు సమర్పించే బోనాలే దర్శన మిస్తాయి. ప్రాచీన కాలంలో ఋతువులు మారి, ఆషాడంలో వర్షాలు కురిసి, వాతావరణ మార్పులతో, కలరా ప్లేగు లాంటి మహమ్మారి వ్యాధులు సంక్రమించే క్రమంలో, వైద్య సౌకర్యాలు లేని స్థితిలో, దేవతలను కొలవడం జరిగేది. 1813 లో భాగ్యనగరంలో వేలాది మంది గురైన సందర్భంలో, మహంకాళిని కొలవడం వల్ల వ్యాధి తగ్గుముఖం పట్టిందని, అప్పటి నుండి రాష్ట్ర రాజధాని లోనూ, బోనాల పండుగ నిర్వహిస్తున్నట్లు వాడుక. గోల్కొండ కోటలో జగదాంబికా ఆలయంలో, అబుల్ హసన్ తానీషా పాలనా సమయంలో, ప్రధాని సైనికాధికారులుగా ఉన్న అక్కన్న, మాదన్నల కాలంలో, బోనాల ఉత్సవాలు ప్రారంభమైనట్లు కథనాలు. అమ్మవారి ఇ సోదరుడైన పోతరాజును, ప్రతిబింబించే ఒక బలిష్టకాయుడు, ఒంటిపై పసుపు, నుదుటిపై కుంకుమ, కాళ్ళకు గజ్జలు కలిగి, చిన్న ధోవతి ధరించి, వాద్య ధ్వనులకు అనుగుణంగా నర్తిస్తాడు. పూజారంభకునిగా, భక్త జన రక్షకునిగా భావించబడతాడు. కొరడాలతో కొట్టుకుంటూ, వేపాకులను చుట్టుకుని, పూనకం వచ్చిన భక్తులను, అమ్మవారి సన్నిధికి తీసుకెళ్తాడు. అమ్మవారికి నివేదన అనంతరం విందు భోజనాలు ఆరగిస్తారు. 1908లో మూసీకి వరదలు వచ్చినప్పుడు, నిజాం మీర్ మెహబూబ్ అలీ ఖాన్, మంత్రి కిషన్ ప్రసాద్ ను, ఏమి చేయాలని సలహా కోరగా, ఇది అమ్మవారి ఆగ్రహం ఫలితమేనని, ఆమెను శాంతింప చేయడానికి, పూజలు నిర్వహించాలని మంత్రి, ప్రభువుకు వివరించిన సందర్భంలో, నిజాం ప్రభువు లాల్ దర్వాజా సింహ వాహిని మహంకాళి అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, ముత్యాలు, పట్టు వస్త్రాలు, సమర్పించి పూజలు నిర్వహించిన ఫలితంగా, వరదలు తగ్గుముఖం పట్టాయని చెబుతారు. తర్వాత కాలంలో, స్థానికులు సదరు ఆలయాన్ని పునరుద్ధరించి, 1968లో కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురువులచే, విగ్రహ ప్రతిష్ట చేయించడం జరిగింది. 7వ నిజాం కాలం నుండి, సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి ఆలయం లో, బోనాల ఉత్సవాలు జరుగు తున్నాయి. హైదరాబాద్ లో ప్రస్తుతం వందలాది చిన్న, పెద్ద ఆలయాలలో ఉత్సవాలు కొనసాగు తున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావ అనంతరం, తెలంగాణ సాంస్కృతిక వారసత్వ అనుసరణీయమైన పండగైన బోనాలను, "రాష్ట్ర పండుగ"గా నిర్వహిస్తున్నారు. "భోజనం" ప్రకృతి కాగా "బోనం" వికృతి. జానపదులు తమకు ఇష్టమైన గ్రామ దేవతలకు సమర్పించే "నివేదనలే బోనాలు". పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, అంకాలమ్మ, డొక్కలమ్మ, పోలేరమ్మ, మారెమ్మ, నాయకమ్మ, మొదలైన పేర్లతో పిలిచే దేవతల గుళ్ళను, ఈ సందర్భంగా దేదీప్య మానంగా అలంకరిస్తారు. బోనాన్ని కొత్త కుండలో వండి, దానితోపాటు పాలు, పెరుగు, బెల్లం, కొన్ని చోట్ల ఉల్లిపాయలతో కలిపిన బోనాన్ని, మట్టి లేక రాగి కుండలో నుంచి తమ తలపై ఉంచుకొని, ఆటగాళ్ళతో, డప్పుల తదితర వాద్యాలతో, గుడికి చేరుకుంటారు. ఈ బోనాల కుండలను, చిన్న చిన్న వేప రెమ్మలతో, పసుపు, కుంకుమ లేక తడి తెల్ల ముగ్గుతో, అలంకారం చేసి, దానిపై దీపాన్ని ఉంచుతారు. ఆషాడ మాసంలో అమ్మవారు తన పుట్టింటికి వెళుతుందని గ్రామీణుల విశ్వాసం. అందుకే తమ కూతురు తమ సొంత ఇంటికి లేదా ఆమె పుట్టింటికి వచ్చిన భావనతో ప్రేమానురాగాలు, పుట్టి పడగా, భక్తిశ్రద్ధలను మేళవించి, బోనాలను నివేదిస్తారు. గత కొంత కాలంలో వేరు వేరు ప్రాంతాలలో దీనిని "పెద్ద పండగ", "ఊర పండగ" లాంటి పేర్లతో పిలిచేవారు. తర్వాతి కాలాన బోనాలుగా పిలుస్తున్నారు. పూర్వకాలంలో దుష్టశక్తులను పారద్రోలేందుకు, ఆలయ ప్రాంగణం బలి ఇవ్వడం జరిగేది. నేడు యాటల పేరున మేకలను లేదా కోడిపుంజులను బలి ఇవ్వడం ఆచారమైంది. పండుగ సందర్భంగా, స్త్రీలు కొత్త బట్టలు, పట్టు చీరలు, నగలు ధరించి, బోనాలు మోస్తూ వెళుతుండగా, మోసుకెళున్న కొందరికి పూనకం (అమ్మవారు ఆ వహిస్తారని నమ్మక) రాగా, వారిని శాంతింప చేసేందుకు, ఆలయ సమీపాన వారి పాదాలపై నీళ్ళు కుమ్మరిస్తారు. అమ్మవారి ఇ సోదరుడైన పోతరాజును, ప్రతిబింబించే ఒక బలిష్టకాయుడు, ఒంటిపై పసుపు, నుదుటిపై కుంకుమ, కాళ్ళకు గజ్జలు కలిగి, చిన్న ధోవతి ధరించి, వాద్య ధ్వనులకు అనుగుణంగా నర్తిస్తాడు. పూజారంభకునిగా, భక్త జన రక్షకునిగా భావించబడతాడు. కొరడాలతో కొట్టుకుంటూ, వేపాకులను చుట్టుకుని, పూనకం వచ్చిన భక్తులను, అమ్మవారి సన్నిధికి తీసుకెళ్తాడు. అమ్మవారికి నివేదన అనంతరం విందు భోజనాలు ఆరగిస్తారు. ఈ కార్యక్రమంలో జాతర అనంతరం, పోతరాజుకూ పూనకం రాగా, వికృతమైన ఆగ్రహాన్ని శాంత పరచుటకు, కొమ్ములున్న మేకపోతును అందించగా, పోతరాజు తన దంతాలతో, మేక తల మొండెం వేరు చేసి, పైకి ఎగరవేస్తారు. పండుగ మొదటి రోజు నుండి, చివరి నిమజ్జనం దాకా, అత్యంత భక్తి తత్పరతతో వాతావరణం ఉంటుంది. బోనాల సమర్పణ వల్ల, ప్రధానంగా దేవతలు శాంతించి, అంటురోగాల బారిన పడకుండా కాపాడుతానని భక్తుల విశ్వాసం. బోనాల ఉత్సవాలు గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయంలో ఈ నెల 7వ తేదీన గోల్కొండ బోనాలతో పండుగ ప్రారంభం కాగా, జూలై 29న అంబారీ ఊరేగింపుతో ఉత్సవం ముగుస్తుంది. జూలై 21న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు, 22న ఉదయం 9:30 గంటలకు రంగం కార్యక్రమాలు ఉంటాయి. ఇక జులై 29న అక్కన్న, మాదన్న ఆలయం దగ్గర అంబారీ ఊరేగింపు ఉంటుంది రాష్ట్రంలోని 28 ఆలయాల్లో ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తామని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.

# విలక్షణ నటుడు సంజీవ్ కుమార్



ఒక విలక్షణమైన నటుడు. రంగస్థలం అంటే అతనికి ప్రాణం. సినిమాల్లోకి రావాలని ప్రయత్నిస్తున్న సమయంలో రాజశ్రీ సంస్థ స్క్రీన్ టెస్ట్‌లో విఫలమయ్యాడు. అతడే ఆ తర్వాత జాతీయ స్థాయిలో ఉత్తమ నటుడుగా రెండుసార్లు 'భారత్' అవార్డులను అందుకోవడం విశేషం. ఆయనే సంజీవ్ కుమార్. సంజీవ్ కుమార్ అసలు పేరు హరిహర్ జెఠాలాల్ జరీవాలా (హరిభాయ్ అని కూడా పిలిచేవారు.) ఆయన 1938 జూలై 9న సూరత్, బాంబే ప్రెసిడెన్సీ, బ్రిటిష్ ఇండియాలో ఒక గుజరాతీ పటేల్ కుటుంబంలో జన్మించారు. ఇతని బాల్యం సూరత్‌లో గడచింది. తరువాత ఆయన కుటుంబం ముంబాయికి తరలి వెళ్ళింది. అక్కడ ఒక ఫిలిం స్కూలులో సంజీవ్ కుమార్ శిక్షణ పొందారు. తద్వారా బాలీవుడ్‌లో నటుడిగా స్థిరపడ్డారు. నట జీవితాన్ని నాటక రంగం ద్వారా ప్రారంభించారు. మొదట ఇతడు ముంబాయిలోని "ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్", తర్వాత "ఇండియన్ నేషనల్ థియేటర్" సంస్థల నాటకాలలో వేషాలు వేశారు. రంగస్థల నటుడిగా ఇతడు 22 ఏళ్ల వయసులో ముసలి వేషాలు వేసేవారు. 1952లో శశిధర్ ముఖర్జీ బెంగాలి సినిమా 'బసు పరివార్' చిత్రాన్ని హిందీలో 'హమ్ హిందుస్తానీ' పేరుతో 1960లో పునర్నిర్మించారు. సునీల్ దత్, ఆశాపరేఖ్ జంటగా నటించిన ఈ చిత్రం ద్వారా సంజీవ్ కుమార్ బాలీవుడ్‌కు పరిచయ మయ్యాడు. ఇతనితోపాటే ప్రేమ్ చోప్డా కూడా వెండితెరకు చేరువయ్యారు. హీరోగా హిందీ సినిమాలో పరిచయం కావడానికి సంజీవ్ కుమార్‌కు ఐదేళ్లు పట్టింది.

1965లో 'నిశాన్' అనే సినిమా ద్వారా కథా నాయకుడి వేషాలు వేయడం మొదలు పెట్టాడు. 1968లో 'సంఘర్ష్' సినిమాలో ప్రముఖ నటుడు దిలీప్ కుమార్‌తో కలిసి నటించారు. తరవాత 'స్మగ్లర్', 'పతి పత్ని', 'హుస్న్ అవుర్ ఇష్?', 'బాదల్' వంటి సినిమాల్లో నటించినా సంజీవ్ కుమార్‌కు పెద్దగా గుర్తింపు రాలేదు. హిందీ సినిమాలలోనే కాక మారాఠీ, తెలుగు, పంజాబీ, సింధీ, తమిళ, గుజరాతీ సినిమాలలో కూడా నటించారు. ఇతడు గుల్జార్, ఎ.కె.హంగల్, హృషీకేశ్ ముఖర్జీ, యశ్ చోప్రా, సుభాష్ ఘాయ్, సత్యజిత్ రే మొదలైన దర్శకులతో పనిచేశారు. అరుణా ఇరానీ, జయ బాధురి, ఎల్.విజయలక్ష్మి, రాఖీ, లీనా చంద్రావర్కర్, సులక్షణా పండిట్, మౌసమీ చటర్జీ, యోగీతా బాలీ, అపర్ణా సేన్, షర్మిలా ఠాగూర్ మొదలైన నటీమణుల సరసన నటించారు. ఇతడు నటించిన షోలే చిత్రంలో ఠాకూర్ పాత్ర ఇతడికి మంచి పేరు తెచ్చి పెట్టింది. 'నయాదిన్ నయీరాత్' సినిమాలో తొమ్మిది పాత్రలను ధరించారు. ఈ పాత్రలను తమిళం (నవరాత్రి)లో శివాజీ గణేశన్, తెలుగు (నవరాత్రి)లో అక్కినేని నాగేశ్వరరావు పోషించారు. బాలీవుడ్‌లో ప్రవేశించిన తొలిరోజుల్లో లఘు బడ్జెట్ సి-గ్రేడ్ చిత్రాల్లో నటించారు. 1965లో 'నిషానా' సినిమాతో హీరో అవతార మెత్తిన సంజీవ్ కుమార్ అచిరకాలం లోనే 'ఖిలోనా' వంటి విభిన్న సినిమాల్లో అద్భుత నటనా వైదుష్యాన్ని చూపి, భవిష్యత్ ప్రస్థానానికి పునాదులు నిర్మించు కున్నారు. రాజిందర్ సింగ్ బేడి నిర్మించిన 'దస్తక్' సినిమా ఉత్తమ కథానాయకునిగా సంజీవ్ కుమార్‌కు జాతీయ పురస్కారాన్ని అందించింది. తరువాత గుల్జార్ దర్శకత్వం వహించిన 'కోషిష్', 'పరిచయ్' సినిమాలు విభిన్న పాత్రలను ప్రసాదించి సంజీవ్ కుమార్‌లోని అసలు సిసలైన నటుణ్ణి వెలికి తీశాయి. గుల్జార్ పర్యవేక్షణలోనే వచ్చిన 'ఆంధీ', 'మౌసమ్' సినిమాలు సంజీవ్ కుమార్ నట ప్రస్థానాన్ని సుస్థిరం చేశాయి. తరువాత గుల్జార్ దర్శకత్వంలో వచ్చిన 'కోషిష్' సినిమా సంజీవ్ కుమార్‌కు ఉత్తమ నటుడిగా జాతీయ బహుమతి తెచ్చి పెట్టింది. ఇక 'షోలే' సినిమాలో ఠాకూర్ బలదేవ్ సింగ్ పాత్రలో ఆయన ఒదిగి పోయారు. ఆయనకు పుట్టుకతోనే గుండెలో లోపం వుండేది. అది జన్యుపరంగా సంక్రమించినదే. 1976లో తొలిసారి గుండెపోటు వచ్చినప్పుడు అమెరికాలో బైపాస్ చికిత్స చేయించు కున్నారు. అయితే 1985 నవంబరు 6న సంజీవ్ కుమార్‌కు తీవ్రమైన గుండెపోటు వచ్చింది. దాంతో బ్రతికే అవకాశం లేకుండా పోయింది. అయితే ఆరోగ్యాన్ని సరిగ్గా పట్టించుకోక 47 సంవత్సరాలకే బ్రహ్మచారిగా మిగిలి తనువు చాలించారు. గుజరాత్ రాష్ట్రం సూరత్ లో ఒక వీధికి ఇతని స్మృత్యర్థం "సంజీవ్ కుమార్ మార్గ్" అని నామకరణం చేశారు. ఇతనిపేరుతో సూరత్‌లో ఒక పాఠశాల నెలకొల్పారు. 2013, మే 3వ తేదీ భారతప్రభుత్వం ఇతనిపై ఒక తపాలాబిళ్ల విడుదల చేసింది. 14 ఫిబ్రవరి 2014లో ఇతని స్వంత పట్టణం సూరత్‌లో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి, ప్రస్తుత భారత ప్రధాని నరేంద్ర మోడీ 108 కోట్ల విలువైన సమావేశ మందిరాన్ని "సంజీవ్ కుమార్ ఆడిటోరియం" పేరుతో ప్రారంభించారు. ఇతని పేరుతో "సంజీవ్ కుమార్ ఫౌండేషన్" ఒక జాతీయ స్థాయి సేవా సంస్థ ఏర్పాటు చేయబడింది.

# మీడియా స్వేచ్ఛకు ప్రతీక....!

అమెరికాలో అగ్ర రాజ్య ముసుగులో దాగివున్న నయవంచన, దుర్మార్గాలను సాధికారికంగా బయటపెట్టిన ఆస్ట్రేలియాకు చెందిన వికీలీక్స్ సంస్థ స్థాపకుడు, జూలియన్ అసాంజేపై 'గూఢచర్యం' ఆరోపణలతో పద్నాలుగు సంవత్సరాలు నిర్బంధించింది. నానా అగచాట్లకు గురి చేసింది. చివరకు ఆయన విడుదల కోసం అమెరికా ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందంలో భాగంగా తన మీద మోపబడిన నేరాన్ని అసాంజే అంగీకరించాడు. ఈ నేరానికి ఐదేండ్ల జైలు శిక్షను విధించారు. అయితే అసాంజే బ్రిటన్‌లో ఇప్పటికే అంతకంటే ఎక్కువ కాలం జైల్లో శిక్ష అనుభవించినందున శిక్షా కాలం పూర్తయినట్లు భావించి ఆయనను విడుదల చేశారు. వెంటనే ఆయన తన మాతృదేశం ఆస్ట్రేలియాకు ప్రయాణమై క్షేమంగా చేరుకున్నాడు. అసాంజే ప్రస్తావన వచ్చినప్పుడల్లా అమెరికా ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడిందా అని భావి తరాలు తెలుసుకునేందుకు ఈ ఉదంతం తోడ్పడింది. ఇరాక్‌లో అమెరికా దారుణాలను అసాంజే నేతృత్వంలోని వికీలీక్స్ బయటపెట్టింది. ఇరాక్‌లో అణు ఆయిధాలు, రసాయన ఆయుధాలు ఉన్నాయని తప్పుడు ఆరోపణలు చేసింది. ప్రపంచాన్ని నమ్మించింది. అన్యాయంగా సద్దాం హుస్సేన్‌ను ఉరితీసింది. అలాగే ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా దుశ్చర్యలను బయట పెట్టింది. ప్రపంచం ముందు అమెరికాను ఒక దోషిగా నిలబెట్టడమే అసాంజే చేసిన నేరం. అమెరికా లాంటి దేశంలో కట్టుదిట్టమైన రక్షణ వలయాన్ని దాటి అనేక ప్రభుత్వ రహస్య పత్రాలను, అధికారిక డాక్యుమెంట్లను సంపాదించిన సాహసోపేతమైన జర్నలిస్ట్ అసాంజే. ఒక ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టుగా ప్రభుత్వ దమన నీతిని ఎండగట్టడం ఆయన వృత్తి ధర్మం. చెల్సియా మానింగ్ అనే అమెరికా మిలిటరీ అధికారిణి ద్వారా అస్సాంజే రహస్య పత్రాలు సేకరించారు. ఈ అంశం బయటపడిన తర్వాత ఆమె మీద ప్రభుత్వం వివిధ కేసులు మోపింది. సుమారు 35 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా కూడా విధించారు. కానీ ఆనాటి అమెరికా అధ్యక్షుడిగా బరాక్ ఒబామా ఆ శిక్షాకాలాన్ని ఏడు సంవత్సరాలకు తగ్గించారు. దానితో 2017 లో ఆమె జైలు నుంచి విడుదలైంది. ఆమె అసాంజేకు వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యం ఇవ్వలేదు. జర్నలిస్టుగా ఒక ప్రభుత్వ నేరపూరిత చర్యను ప్రజలకు తెలపడం అసాంజే బాధ్యత. అందుకు తగిన సాక్ష్యాధారాలను సేకరించి ప్రపంచానికి ఇంటర్నెట్ ద్వారా వికీలీక్స్ సాధనంగా ప్రపంచానికి తెలిపారు. దానికి అమెరికా ప్రభుత్వం అతనిపై కక్ష కట్టింది. ఇప్పటికే ప్రపంచంలో అనేక మంది జర్నలిస్టులు పలు దేశాల్లో ప్రభుత్వ లోపాలను సంచలనాత్మక అంశాలుగా బయట పెట్టి ఎంతో పేరు ప్రఖ్యాతులు పొందారు. జర్నలిస్టులు వివిధ మార్గాల్లో వారికి కావాల్సిన సమాచారం సేకరించటం వారి వృత్తి ధర్మం. వారికి సహకరించి సమాచారం ఇచ్చిన వారి వివరాలు ఎవరికీ, ఎప్పటికీ చెప్పకుండా గోప్యత పాటించడం కూడా వారి వృత్తి ధర్మంలో భాగమే. అమెరికా ప్రభుత్వం ఈ కేసుతో జర్నలిజాన్ని ఒక నేరంగా మార్చింది. వార్తల సేకరణ, ప్రచురణను నేరంగా పరిగణించింది. తోటి జర్నలిస్టులు వాస్తవాన్ని గ్రహించి కేసు తీరుతెన్నులను బహిర్గత పరచాలని అసాంజే భార్య స్టెల్లా యావత్ విజ్ఞప్తి చేసింది. కేసు నడిచినంత కాలం భర్తకు అండగా నిలిచిన ధీరవనితగా ఆమె చరిత్రకెక్కింది. అసాంజే ఉదంతంతో పరిశోధనాత్మక జర్నలిజం ఇక ముందు కూడా ఆగదు, తమ పాలకుల దుర్మార్గాలను వెల్లడించాలని చిత్తశుద్ధితో పనిచేసే జర్నలిస్టులకు ఈ ఉదంతం ఓ ధైర్యాన్ని ఇచ్చింది. ఇక ముందు ఈ స్ఫూర్తి కొనసాగుతుంది. మీడియా స్వేచ్ఛ దేశద్రోహం కాదు. ప్రజల పక్షాన నిలవడమే జర్నలిజం వృత్తి ధర్మం. ప్రతి ఒక్క జర్నలిస్టుకూ అసాంజే ఒక రోల్ మోడల్. నియంతృత్వ ప్రభుత్వాలకు ఓ హెచ్చరిక కూడా. మన దేశంలో కూడా అనేక పేరు మోసిన పత్రికలు, ప్రఖ్యాత మీడియా సంస్థలు (ఛానళ్ళు) కార్పొరేట్లు అదానీ, అంబానీ చేతుల్లోకి వెళ్ళిపోయాయి. అవి స్వలాభం కోసం అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు బాకా కొడుతున్నాయి. నిజమైన ప్రజా సమస్యలను చర్చకు పెట్టడం లేదు. గత పదేళ్లుగా మన ప్రధాన మీడియా కట్టు బానిసగా కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసి ప్రపంచ దృష్టిలో అభాసుపాలైంది. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 'గోదీ' మీడియా చెప్పిన కల్పిత సర్వే ఫలితాలు, జోస్యాలు, తిరగబడ్డాయి. వారు మోడీని ఇంటర్వ్యూ చేసిన విధానం, వారు అడిగిన ప్రశ్నలు, పొగడ్తలు ప్రపంచం ముందు అప్రతిష్టను మూటగట్టుకున్నాయి. ఇప్పుడు మనదేశంలో గోదీ మీడియాను నమ్మే నాధుడే కరువయ్యాడు. ఆ ఛానళ్ల ఊదరగొట్టే చర్చలను, అరుపులను, కేకలను వినేవారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. ధృవ్ రాఠీ, రవీష్ కుమార్ లాంటి ఇండిపెండెంట్ యూట్యూబర్లకు గిరాకీ పెరిగింది. వారి వీడియోలకు లక్షల్లో అనూహ్యంగా వ్యూయర్స్ పెరిగారు. వారు ప్రజాస్వామ్యంలో సామాన్య ప్రజల గొంతుకను వినిపిస్తున్నారు. మన తెలుగులో నిజాయితీని ప్రాణప్రదంగా భావించే యూట్యూబర్లకు వీక్షకుల ఆదరణ క్రమంగా పెరుగుతోంది. పేరుమోసిన పెద్ద పత్రికలు ఏదో ఒక పార్టీతో జతకట్టడంతో నిష్పాక్షిక వార్తలను చేరవేసే చిన్న పత్రికలకు ప్రజలలో ఆదరణ పెరుగుతోంది. నానా అగచాట్లకు గురి చేసింది. చివరకు ఆయన విడుదల కోసం అమెరికా ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందంలో భాగంగా తన మీద మోపబడిన నేరాన్ని అసాంజే అంగీకరించాడు. ఈ నేరానికి ఐదేండ్ల జైలు శిక్షను విధించారు. అయితే అసాంజే బ్రిటన్‌లో ఇప్పటికే అంతకంటే ఎక్కువ కాలం జైల్లో శిక్ష అనుభవించినందున శిక్షా కాలం పూర్తయినట్లు భావించి ఆయనను విడుదల చేశారు. వెంటనే ఆయన తన మాతృదేశం ఆస్ట్రేలియాకు ప్రయాణమై క్షేమంగా చేరుకున్నాడు. అసాంజే ప్రస్తావన వచ్చినప్పుడల్లా అమెరికా ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడిందా అని భావి తరాలు తెలుసుకునేందుకు ఈ ఉదంతం తోడ్పడింది.

# గాజాలోని ఐరాస స్కూల్‌పై ఇజ్రాయిల్ దాడి....



గాజా : తొమ్మిది నెలలు దాటుతున్నా.. గాజాపై ఇజ్రాయిల్ మారణహోమం ఆగడం లేదు. శనివారం గాజాలోని పలు ప్రాంతాలపై ఇజ్రాయిల్ కిరాతకంగా విరుచుకుపడింది. ఐక్యరాజ్య సమితి నిర్వహించే పాఠశాలపై ఇజ్రాయిల్ చేసిన దాడుల్లో 16 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మంది తీవ్రంగా గాయపడ్డారు. మరణించిన, గాయపడిన వారిలో అత్యధికులు చిన్నారులే. మధ్య గాజాలోని న్యూసెరాత్ ప్రాంతంలో ఉన్న అల్-జావ్ని పాఠశాలలో వేలాది మంది నిరాశ్రయులు తలదాచుకుంటున్నారు. సాయుధులు ఈ పాఠశాలలో దాక్కొన్నారనే పేరుతో ఇజ్రాయిల్ వైమానిక దాడులు జరిపింది. హమాస్ అధికారుల సమాచారం ప్రకారం దాడుల సమయంలో ఈ పాఠశాలలో సుమారు ఏడు వేల మంది ప్రజలు తలదాచుకున్నారు. మృతుల్లో ఎక్కువ మంది చిన్నారులు, మహిళలు, వృద్ధులు. 'పాలస్తీనా ప్రజలపై మారణహోమంలో భాగంగా శత్రువు చేసిన కొత్త ఊచకోత' అని హమాస్ అధికారులు ఈ దాడిని ఖండించారు. ఐరాసకు చెందిన యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ ద్వారా పాలస్తీనా శరణార్థుల కోసం ఈ పాఠశాల నడుస్తోందని హమాస్ అధికారిక పత్రికా కార్యాలయం తెలిపింది. మధ్యవర్తుల చొరవతో కాల్పుల విరమణపై చర్చలకు అంగీకరించిన ఇజ్రాయిల్ మరోవైపు దాడులు కొనసాగిస్తూనే ఉంది. శనివారం మధ్య గాజాలోనే ఉన్న తమ గోదాముపై ఇజ్రాయిల్ దాడిలో ఇద్దరు కార్మికులు మరణించినట్లు యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ తెలిపింది. ఈ ప్రాంతం నుంచి మరో తొమ్మిది మృతదేహాలు తమ ఆసుపత్రికి వచ్చినట్లు అల్-అక్సా ఆసుపత్రి ప్రకటించింది. ఇజ్రాయిల్ దాడులు ప్రారంభమై నుంచి ఇప్పటి వరకూ 194 మంది కార్మికులు మరణించినట్లు యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ తెలిపింది. శనివారం నుసిరత్‌లోని ఒక భవనంపై దాడిలో ముగ్గురు జర్నలిస్టులతో సహా 10 మంది మరణించారని వైద్య సిబ్బంది తెలిపారు.

# ఆరుగంటల్లో రికార్డు స్థాయిలో 300 మి.మీ వర్షపాతం....

ముంబయి : మహారాష్ట్ర రాజధాని ముంబయిని భారీ వర్షాలు ముంచెత్తాయి. సోమవారం అర్ధరాత్రి 1 నుండి ఉదయం 7 గంటల వరకు ఆరుగంటల వరకు రికార్డు స్థాయిలో 300 మి.మీ వర్షపాతం నమోదైనట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండి) సోమవారం తెలిపింది. భారీ వర్షాలు కురిశాయి. దీంతో ముంబయి, థానే, పాల్ఘర్, కొంకణ్ బెల్ట్‌లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. విక్రోలీలోని వీర్ సావర్కార్ మార్గ్ మునిసిపల్ స్కూల్, బృహన్ ముంబయి మునిసిపాలిటీ (ఎంసిఎంసిఆర్ ) పరిధిలో గడిచిన 24 గంటల్లో 315 మి.మీ వర్షపాతం నమోదైంది. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది ఐఎండి హెచ్చరించింది. భారీ వర్షాలతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలకు




సెలవు ప్రకటించింది. రైల్వే ట్రాక్‌లపై నీరు చేరడంతో రైలు సేవలకు ఆటంకం ఏర్పడింది. పలు రైళ్లను దారి మళ్లించారు. ముంబయి, థానే, పాల్ఘర్, రారుగఢ్‌లలో ప్రతి రోజూ 30 లక్షల మంది ప్రజలు స్థానిక రైలు సేవలను వినియోగించుకుంటారు.

# శ్రీకుల్గాంలో జంట ఎన్‌కౌంటర్లు



**జమ్ము :** జమ్ముకాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఆదివారం జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఇద్దరు భద్రతా సిబ్బంది, ఆరుగురు ఉగ్రవాదులు మరణించారు. అలాగే రాజౌరిలో జరిగిన ఉగ్రదాడిలో ఒక జవాన్ తీవ్రంగా గాయపడ్డారు. ఆరుగుర్ని చంపడం ఉగ్రవాదుల ఏరివేతలో ప్రధానమైన ముందడుగుగా జమ్ముకాశ్మీర్ డిజిపి ఆర్‌ఆర్ స్వైన్ పేర్కొన్నారు.. కుల్గాంలోని చినిగాం, మోటర్‌గామ్ ప్రాంతాల్లో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారం అందడంతో శనివారం నుంచి . పోలీసులు, సైన్యం సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయని అన్నారు. తనిఖీలు చేస్తున్న భద్రతా సిబ్బందిపై ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులు జరపడంతో సిబ్బంది కూడా ఎదురు కాల్పులు జరిపారని డిజిపి తెలిపారు. చినిగాంలో ఒకరు, మోటర్‌గామ్‌లో ఒకరు మొత్తం ఇద్దరు సైనికులు ఎన్‌కౌంటర్లలో మృతి చెందినట్లు చెప్పారు. చనిపోయిన జవాన్లను లాన్స్ నాయక్ పర్దీప్ కుమార్, సిపాయి ప్రవీణ్ జంజల్ ప్రభాకర్‌గా గుర్తించారు. రాజౌరిలోని ఆర్మీ పోస్ట్‌పై ఆదివారం ఉగ్రవాదులు జరిపిన దాడిలో ఒక సైనికుడు తీవ్రంగా గాయపడ్డారు. మంజాకోట్ ప్రాంతంలోని గలుతిలో ఉన్న ఆర్మీ క్యాంప్‌పై ఆదివారం తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో ఈ దాడి జరిగిందని అధికారులు తెలిపారు. సైనికులు కూడా ప్రతిగా కాల్పులు జరిపారని, ఉగ్రవాదులు అరగంట పాటు కాల్పులు జరిపి అక్కడ నుంచి పారిపోయారని చెప్పారు. గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఆయన తెలిపారు.

# చైనాకు అనుకూలంగా నిర్ణయాలు.. పరిశోధన నౌకలపై నిషేధం ఎత్తివేసిన శ్రీలంక




చైనాకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకునేందుకు శ్రీలంక సిద్ధమైంది. భారత్ పై నిఘా పెట్టేందుకు డ్రాగన్ కు సాయం చేస్తోంది. ఇప్పటికే లంకకు చైనా నుంచి తీసుకున్న అప్పుల భారం పెరిగిపోయింది. దానికి బదులుగా హంబన్ టోట పోర్టుని డ్రాగన్ కు లీజుకు ఇచ్చింది. తరచుగా చైనాకు చెందిన రీసెర్చ్ షిప్ లు తరచూ అక్కడే ఉంటున్నాయి. భారత్, అమెరికా లేవనెత్తిన భద్రతా పరమైన ఆందోళనలు దృష్ట్యా పరిశోధన నౌకలపై శ్రీలంక నిషేధాన్ని విధించింది. ప్రస్తుతం పరిశోధన నౌకలపై ఉన్న నిషేధాన్ని వచ్చే ఏడాదిని నుంచి ఎత్తేయాలని శ్రీలంక నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని జపాన్ మీడియా తెలిపింది. జపాన్ సందర్శించిన శ్రీలంక విదేశాంగ మంత్రి అలీ సబ్రీ తన వైఖరిని స్పష్టం చేశారు. జపాన్ మీడియాతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం వివిధ దేశాలకు వేర్వేరు నిబంధనల్ని కలిగి ఉండదని శ్రీలంక విదేశాంగ మంత్రి అలీ సబ్రీ అన్నారు. చైనాను మాత్రమే అడ్డుకోలేమని స్పష్టం చేశారు. ఇతర దేశాల వివాదంతో తమ దేశం ఎవరి పక్షాన ఉండబోదని వెల్లడించారు. మారటోరియం వచ్చే ఏడాది జనవరి వరకు ఉందని గుర్తుచేశారు. వచ్చే ఏడాది నుంచి తమ పోర్టుల్లోకి విదేశీ పరిశోధన నౌకల్ని నిషేధించమన్నారు. హిందూ మహాసముద్రంలో చైనీస్ పరిశోధనా నౌకల కదలికలు పెరగడంతో, అవి గూఢచారి నౌకలు కావచ్చని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. అలాంటి నౌకలను అనుమతించవద్దని శ్రీలంకను కోరింది. భారత్ ఆందోళన వ్యక్తం చేసిన తర్వాత జనవరిలో ఇలాంటి నౌకలపై శ్రీలంక నిషేధాన్ని విధించింది. ఆ తర్వాత చైనా నౌకకు మినహాయింపు ఇచ్చింది. కానీ, నిషేధం కొనసాగుతోందని తెలిపింది. ప్రస్తుతం ఆ నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది.

# లెఫ్ట్ జయకేతనం....!



**పారిస్ :** ఫ్రాన్స్ పార్లమెంటు ఎన్నికల్లో వామపక్ష, ప్రగతిశీల కూటమి న్యూ పాపులర్ ఫ్రంట్ అత్యధిక సీట్లు గెలుచుకునే దిశగా పయనిస్తోంది. ప్రాథమికంగా అందిన సమాచారాన్ని బట్టి మెరైన్ లీపెన్ నేతృత్వంలోని నియో ఫాసిస్టు పార్టీ నేషనల్ ర్యాలీ (ఆర్ఎన్) మూడో స్థానంలోకి దిగజారింది. మాక్రాన్ నేతృత్వంలోని రినైజాన్స్ పార్టీ అనూహ్యంగా రెండో స్థానంలోకి వచ్చింది. 577 సీట్లు ఉన్న పార్లమెంటులో సాధారణ మెజార్టీకి అవసరమైన 289 స్థానాలు ఏ పార్టీకి లేదా కూటమికి దక్కే సూచనలు కనబడడం లేదు. లీపెన్ పార్టీ ఫాసిస్టు ఎజెండాకు ప్రత్యామ్నాయంగా సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ వంటి అంశాలతో ముందుకొచ్చిన న్యూ పాపులర్ ఫ్రంట్ (ఎన్‌పిఎఫ్)ను ప్రజలు ఆదరించారు.

# పాశ్చాత్య దేశాలు అసూయతో ఉన్నాయి..



ప్రధాని నరేంద్రమోడీ పర్యటనపై రష్యా స్పందించింది. మోడీ రష్యాలో పర్యటించడాన్ని చూసి పాశ్చాత్య దేశాలు అసూయ పడుతున్నాయని క్రెమ్లిన్ పేర్కొంది. మాస్కోలో మోడీ విస్తృతంగా పర్యటించనున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ తెలిపారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ప్రధాని మోడీ అనధికారికంగా చర్చలు జరపొచ్చని రష్యా మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. ప్రధాని మోడీ రాకను పశ్చిమ దేశాలు నిశితంగా పరిశీలిస్తున్నాయని, అసూయతో చూస్తున్నాయని పెస్కోవ్ అన్నారు. రష్యా-భారత సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయిలో ఉన్నాయని పేర్కొన్నారు. మోడీ, పుతిన్ విడిగా చర్చించుకోవడంతో పాటు ప్రతినిధులతో పాటు రెండు చర్చలు జరుగుతాయని వెల్లడించారు. ఇది భారత్, రష్యా సంబంధాల్లో కీలకమైన పర్యటన అని అన్నారు. 22వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశానికి పుతిన్ ఆహ్వానం మేరకు మోడీ రష్యా వెళ్తున్నారు. 2022లో ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత మోడీ రష్యాలో పర్యటించడం ఇదే తొలిసారి. దాదాపుగా ఐదేళ్ల క్రితం 2019లో ఫార్ ఈస్ట్ సిటీ వ్లాడివోస్టాక్‌లో జరిగిన ఆర్థిక సమావేశం కోసం మోడీ రష్యాకు వెళ్లారు. ఆ తర్వాత పుతిన్ చివరిసారిగా 2021లో భారతదేశాన్ని సందర్శించారు.


# కుంకుమ పువ్వు తింటే పిల్లలు తెల్లగా పుట్టేరు...

గర్భంతో ఉన్నప్పుడు కుంకుమ పువ్వు తింటే పిల్లలు తెల్లగా పుడుతారని అంటారు పెద్దలు. కానీ ఇదంతా అపోహ అని.. శిశువు చర్మం రంగును మార్చే గుణాలు ఇందులో లేవని చెప్తారు నిపుణులు. పుట్టబోయే బిడ్డ కలర్ తల్లిదండ్రుల జీన్స్ పై ఆధారపడుతుందని వివరిస్తారు. అయినా సరే పెగ్నెన్సీ సమయంలో వైద్యులు సాఫ్రాన్ తీసుకోవాలని సలహా ఇస్తారు. ఎందుకు? ఏంటి? అనే విషయాలు తెలుసుకుందాం. 1. కుంకుమ పువ్వులో యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి తల్లి, బిడ్డ పూర్తి సంరక్షణకు సాయపడతాయి. ఈ సమయంలో మదర్ వాపుతో బాధపడుతున్నట్లయితే ఉపశమనం కలిగిస్తుంది. 2. కుంకుమ పువ్వు మలబద్ధకాన్ని నివారిస్తుంది. సాధారణంగా గర్భిణులు ఈ సమయంలో ఈ సమస్యతో బాధపడుతుంటారు. పాలు లేదా గంజిలో దీన్ని కలుపుకుని తీసుకున్నట్లయితే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. జీర్ణ సమస్యల నుంచి రిలీఫ్ అవుతారు. 3. ఈ సమయంలో మానసిక ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటుంది. కాబట్టి యాంటీ డిప్రెసెంట్ లక్షణాలు కలిగిన కుంకుమ పువ్వు మానసిక కల్లోలాన్ని నివారించి ప్రశాంతతను ఇవ్వడంలో హెల్ప్ చేస్తుందని చెప్తున్నారు నిపుణులు. 4. మొదటి మూడు నెలల్లో వచ్చే ప్రధాన సమస్యలలో మార్నింగ్ సిక్నెస్ ఒకటి. కాగా ఒక మోస్తరు పరిమాణంలో కుంకుమపువ్వు తీసుకోవడం వల్ల ఆ ఫీలింగ్ తగ్గుతుంది. వికారం నుంచి ఉపశమనం లభిస్తుంది. 5. కుంకుమపువ్వు గర్భధారణ సమయంలో రక్తపోటు సమస్యలను కూడా పరిష్కరిస్తుంది. 6. బిడ్డ కడుపులో పెరిగేకొద్దీ, తల్లి శరీర కండరాలు విస్తరిస్తాయి. ఈ ప్రక్రియలో తల్లికి వెన్ను, కడుపు, కాళ్ళలో తీవ్రమైన తిమ్మిరి, నొప్పి వస్తుంది. ఈ బాధాకరమైన సమయంలో కుంకుమపువ్వును మితంగా తీసుకోవడం వల్ల ఉపశమనం లభిస్తుంది. 7. గర్భధారణ సమయంలో తల్లులు రక్తహీనతను ఎదుర్కోవచ్చు. అందుకే ఐరన్-రిచ్ ఫుడ్, సప్లిమెంట్లను తీసుకోవాలని సూచిస్తారు డాక్టర్స్. కాగా రోజూ కొంత మొత్తంలో కుంకుమపువ్వు తీసుకోవడం వల్ల ఐరన్, హిమోగ్లోబిన్ స్థాయిలను సరిగ్గా మెయింటైన్ చేయగలుగుతారు. ఆరోగ్యంగా ఉంటారు. 8. హార్మోన్ల మార్పులు, పొట్ట పెరగడం, శ్వాస ఆడకపోవడం వల్ల ఉదయం లేచిన తర్వాత గర్భిణులకు అలసిపోయినట్లు



అనిపించవచ్చు. అలాంటప్పుడు పడుకునే ముందు కుంకుమపువ్వు పాలు తీసుకుంటే ప్రశాంతంగా నిద్రపోతారు. అలసట ఉండదు. 9. గర్భం రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుంది. కుంకుమపువ్వును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వాతావరణంలో మార్పులు, ఇతర సాధారణ ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షించబడతారని చెప్తున్నారు నిపుణులు.

## ఉదయాన్నే బ్రష్ చేయొద్దు... బోలెడు లాభాలు మిస్...



మార్నింగ్ లేవగానే బ్రష్ చేయడం అందరికీ అలవాటు. కానీ ఉద్దేశపూర్వకంగానే ఈ పద్ధతిని మానుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. మనం రాత్రి పడుకున్నాక ఉత్పత్తి అయ్యే లాలాజలంలో విటమిన్ B12 ఉంటుంది. ఈ విటమిన్ ను శరీరం తయారు చేయదు. కాబట్టి ఆహారం లేదా సప్లిమెంట్స్ ద్వారా తీసుకోవాల్సిన అవసరం ఉంది. దానికి బదులు ఉదయం పూట బ్రష్ చేసేకు ముందే.. నిద్ర లేవగానే నీళ్లు తాగితే ఆ లాలాజలంలోని విటమిన్ బి12 ను చిన్న ప్రేగు శోషించుకుంటుంది అంటున్నారు నిపుణులు. దీనివల్ల దంతక్షయం, దంత సమస్యలు దరిచేరవని సూచిస్తున్నారు. నోటి పుండ్లను నివారించడం, చిగుళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం నుంచి నోటి కణజాల సమగ్రత, నరాల పనితీరు, హృదయనాళ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడం వరకు అనేక ప్రయోజనాలు ఉంటాయి. రక్త కణాలను ఏర్పరచడంలో, డిఎన్ఏ సృష్టి, జీవక్రియకు సహాయపడుతుంది.

## చాక్లెట్ తినడం వల్ల గుండెపోటు చెక్...



సాధారణంగా చాక్లెట్స్ అంటే ఇష్టం ఉండని వారుండరు. చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు అందరూ ఇష్టంగా తింటూ ఉంటారు. అయితే కొంత మందికి వీటిని తినడం వల్ల దంతాల నొప్పి రావడం జరుగుతుంది. దీంతో చాక్లేట్స్ తినడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది అని భావిస్తుంటారు. మరి చాక్లేట్స్ తినడం వల్ల లాభాలా.. నష్టాలా.. అసలు నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు చూద్దాం..చాక్లెట్ తినడం వల్ల మంచి టేస్ట్‌తో పాటు దానిలో ఉండే పోషకాల వల్ల అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాబట్టి ఏ వ్యాధులకు చాక్లెట్ మెడిసిన్‌లా పని చేస్తుంది? దీన్ని ఎవరు తింటే మంచిదో ఇక్కడ చూద్దాం. డార్క్ చాక్లెట్ గుండెపోటును నివారించడంలో, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని నివేదించబడింది. అలాగే చాక్లెట్ జీవక్రియను పెంచడం ద్వారా అజీర్ణ సమస్యలు , మలబద్ధకం కూడా తొలగిపోతాయి. ఇవన్నీ జీర్ణాశయానికి మేలు చేస్తాయి , బరువు తగ్గడానికి సహాయపడతాయి. అదేవిధంగా చాక్లెట్‌లో చర్మ కాంతిని పెంచేందుకు కావాల్సిన అన్ని పోషకాలు ఉంటాయి. కాబట్టి మెరిసే చర్మానికి మేలు చేస్తుంది. చాక్లెట్ మీ మానసిక ఆరోగ్యాన్ని కూడా బాగా ఉంచుతుంది. జ్ఞాపకశక్తిని కూడా మెరుగుపరుస్తుంది. మధుమేహం ఉన్నవారు చాక్లెట్ తీసుకోవద్దని సలహా ఇస్తారు కానీ నిపుణుల అభిప్రాయం ప్రకారం, డార్క్ చాక్లెట్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, మధుమేహం ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. డార్క్ చాక్లెట్ మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడమే కాకుండా చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. నివేదికల నుండి క్యాన్సర్‌ను నివారించడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కాబట్టి చాక్లెట్‌ను మితంగా తీసుకోవడం మంచిది. ఇందులో ఎలాంటి ప్రమాదం లేదు.

## మోకాళ్ళ నొప్పులతో బాధ పడుతున్నారా...!




మోకాళ్ళ నొప్పులతో బాధ పడుతున్నారా.. అటుకుల్లో ఇది కలిపి తినండి .. మోకాళ్ళ నొప్పులు అనేవి ఒకప్పుడు నానమ్మ,అమ్మమ్మలకు ఉండేవి. ఇప్పుడు వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరిలోనూ మోకాళ్ళ నొప్పులు ఉన్నాయి.ప్రతి ఐదుగురిలో ఒకరికి కీళ్ల నొప్పులు ఉంటున్నాయి. వీటికి ప్రధాన కారణం జీవనశైలి, తీసుకొనే ఆహారం,జంక్ ఫుడ్ తినటం,బోన్ కి అవసరమైన పోషణ లేకపోవటం. కీళ్ల మధ్య గుజ్జు అరిగిపోవటం వలన కీళ్ల నొప్పులు వస్తూ ఉన్నాయి. ఈ రోజుల్లో వయస్సుతో సంబంధం లేకుండా చిన్నా పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిలోనూ మోకాళ్ళ నొప్పులు వస్తున్నాయి.మోకాళ్ల నొప్పులు వచ్చినప్పుడు విపరీతమైన బాధ ఉంటుంది.ఆ బాధ భరించటం చాలా కష్టం. ఆ బాధ భరించలేక చాలా మంది టాబ్లెట్స్ వేసుకుంటూ ఉంటారు. అవి తాత్కాలికంగా ఉపశమనం కలిగిస్తాయి. ఈ రోజు చెప్పే చిట్కా చాలా సమర్ధవంతంగా పనిచేస్తుంది. ఒక బౌల్ లో రెండు స్పూన్ల అటుకులు, నాలుగు స్పూన్ల పెరుగు వేసి బాగా కలిపి అరగంట అలా వదిలేస్తే పెరుగులో అటుకులు నాని మెత్తగా అవుతాయి. పెరుగులో నానిన అటుకులను ప్రతి రోజు తినాలి. వీటిని ఏ సమయంలోనైనా తినవచ్చు. పెరుగు,అటుకులు రెండింటిలోనూ కాల్షియం ఉండటం వలన చాలా సమర్ధవంతంగా పనిచేస్తుంది. నొప్పుల నుండి ఉపశమనం కలుగుతుంది. అటుకుల్లో పెరుగు కలిపి తినటం కష్టంగా ఉంటే కొంచెం తాలింపు పెట్టుకొని తినవచ్చు. ప్రతి రోజు అటుకులు,పెరుగు కలిపి తింటే మీకు ఆ తేడా వారంరోజుల్లోనే కనపడుతుంది. పెరుగులో అటుకులు కలిపి దద్దోజనం లాగా తీసుకోవడం వల్ల కాల్షియం బాగా శరీరానికి అందేలా చేస్తుంది. కీళ్ల నొప్పులు ఉన్నవారికి ఇది అమృతం లాంటిది.

## వానా కాలంలో కూరగాయలు ఇలా కడగపోతే రోగాలు ఫ్రీగా వస్తాయి...?




వానా కాలంలో కూరగాయల నుంచి బ్యాక్టీరియా లేదా ధూళిని తొలగించడానికి, ఒక పెద్ద పాత్రలో వెనిగర్ ద్రావణాన్ని తయారు చేయండి. నీటిలో మూడు చెంచాల వెనిగర్ వేసి కలపడం ద్వారా ఆ ద్రావణం సిద్ధం అవుతుంది.కావాలంటే అందులో ఉప్పు కూడా వేసుకోవచ్చు. ఇప్పుడు సిద్ధం చేసిన నీటిలో పండ్లు మరియు కూరగాయలను వేసి 10 నుండి 15 నిమిషాలు వదిలివేయండి. మీకు కావాలంటే, మీరు బ్లీచ్ ద్రావణాన్ని కూడా ఉపయోగించవచ్చు. గాలన్‌కు ఒక టీస్పూన్ బ్లీచ్ ద్రావణాన్ని ఉపయోగించండి. కూరగాయలను నీటితో లేదా వెనిగర్ నీటితో కడిగిన తర్వాత, వాటిని కాటన్ గుడ్డపై ఉంచండి. ఇలా చేయడం వల్ల వాటిపై ఉన్న నీరు శుభ్రపడుతుంది. మీకు కావాలంటే, మీరు టిష్యూ లేదా టవల్ సహాయం తీసుకోవచ్చు. వస్తువులను పొడిగా ఉంచడం వల్ల అవి త్వరగా చెడిపోవు. వాటిని ఫ్రిజ్‌లో పాలిథిన్‌లో ఉంచే బదులు కంటైనర్లు లేదా బ్యాగులను ఉపయోగించండి. కూరగాయలపై ఉన్న పురుగుమందులు, ధూళి లేదా కీటకాలను తొలగించడానికి, వాటిని ఉప్పు నీటిలో ఉంచండి. నీటిలో ఉంచిన కొంత సమయం తరువాత, దానిలోని కీటకాలు విడిపోతాయి. అంతేకాకుండా ఇలా చేయడం వల్ల మురికి కూడా చాలా వరకు తొలగిపోతుంది. మీరు కూరగాయలు లేదా ఇతర వస్తువులను ఉప్పు నీటిలో 10 నుండి 15 నిమిషాలు మాత్రమే ఉంచాలని గుర్తుంచుకోండి. తరచుగా ప్రజలు మార్కెట్ నుండి కూరగాయలు లేదా పండ్లను తీసుకువచ్చి నేరుగా రిఫ్రిజిరేటర్‌లో ఉంచుతారు. బదులుగా, వారు అధిక ప్రవహించే ట్యాప్ కింద పూర్తిగా కడగాలి. ప్రతి కూరగాయలను విడిగా కడగాలి. ఇలా చేయడం వల్ల మురికి, క్రిములు త్వరగా తొలగిపోతాయి. బలమైన ప్రవాహం కారణంగా ఈ క్రిములు బాగా శుభ్రం చేయబడతాయి. వానా కాలంలో కూరగాయలు ఇలా కడగపోతే రోగాలు ఫ్రీగా వస్తాయి. ఇకపోతే వర్షాకాలంలో కూరగాయలు మట్టిలో కూరుకుపోయి కుళ్లిపోతాయి. అందుకే వీటిని కొనుగోలు చేసేటప్పుడు ఖచ్చితంగా వాటి నాణ్యతను దృష్టిలో పెట్టుకోని మాత్రమే కొనుక్కోండి.

## మూడు రోజులు నీళ్లు మాత్రమే తాగితే శరీరానికి ఏం జరుగుతుంది...?




సోషల్ మీడియాలో వాటర్ ఫాస్టింగ్ ట్రెండ్ నడుస్తోంది. 24-72 గంటల వరకు కేవలం నీరు మాత్రమే తీసుకుంటూ.. ఫుడ్ అవాయిడ్ చేయడాన్ని నీటి ఉపవాసం అంటారు. దీనివల్ల త్వరగా బరువు తగ్గుతారని చెప్తుంటారు. అయితే నిజంగానే దీనివల్ల లాభాలున్నాయా? బాడీపై ఎలాంటి ప్రభావం చూపుతుంది? తెలుసుకుందాం. నిజానికి వాటర్ ఫాస్టింగ్ అనేది బాడీ డిటాక్సిఫికేషన్, ట్రీట్మెంట్ తీసుకునేముందు ఫాలో అవుతారు. కానీ ప్రస్తుతం మాత్రం బరువు తగ్గాలనుకునే ప్రయత్నంలో భాగంగా మారింది. కానీ గట్ ప్రాబ్లమ్స్, డయాబెటిస్, ఈటింగ్ డిజార్డర్స్ ఉన్న వ్యక్తులు దీన్ని అసలు ఫాలో కాకూడదని చెప్తున్నారు నిపుణులు. వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, టీనేజర్స్ కూడా దూరంగా ఉండాలని అంటున్నారు. అంతేకాదు నీటి ఉపవాసం ప్రారంభించే ముందు ఆహారం తీసుకోవడాన్ని తగ్గిస్తూ రావాలి. బాడీ దానికి అలవాటు అయ్యేలా చూసుకోవాలి. లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉండొచ్చని హెచ్చరిస్తున్నారు నిపుణులు. వాటర్ ఫాస్టింగ్ ఆటోఫాగిని ఎంకరేజ్ చేస్తుంది. అంటే శరీరంలో దెబ్బతిన్న కణాల సహజ క్షీణతకు దారితీస్తుంది. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నీటి ఉపవాసం హైబీపీ ఉన్నట్లయితే కంట్రోల్ చేస్తుంది. అనేక దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం నుంచి కాపాడుతుంది. ప్రస్తుతం వాటర్ ఫాస్టింగ్ ట్రెండింగ్ లోకి వచ్చిందే బరువు తగ్గాలనుకునే ఇంట్రెస్ట్ చాలా మందికి ఉండటం వల్ల. కానీ దీన్ని ఫాలో అయిపోతే వెయిట్ రాంగ్ వేలో కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. అంటే ఫ్యాట్ కు బదులు కండర ద్రవ్యరాశిని కోల్పోతారు. హెల్త్ లైన్ ప్రకారం శరీరానికి 20-30 శాతం నీటి సరఫరా మనం తీసుకునే ఆహారం ద్వారానే వస్తుంది. కాబట్టి కేవలం నీరు మాత్రమే తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్ సమస్య తలెత్తవచ్చు. దీంతో నిలబడి ఉన్నప్పుడు ఆకస్మిక మైకం లేదా మూర్ఛ సంభవిస్తుంది. ఇంతకు ముందు హెల్త్ ఇష్యూస్ ఉన్నట్లయితే పరిస్థితి మరింత దిగజారుతుంది. నిజానికి వాటర్ ఫాస్టింగ్ అనేది బాడీ డిటాక్సిఫికేషన్, ట్రీట్మెంట్ తీసుకునేముందు ఫాలో అవుతారు. కానీ ప్రస్తుతం మాత్రం బరువు తగ్గాలనుకునే ప్రయత్నంలో భాగంగా మారింది.

## మొదటి పీరియడ్ గురించి పిల్లలకు ఏ వయసులో చెప్పాలంటే?




పీరియడ్స్ దీని గురించి మాట్లాడటానికి కూడా చాలా మంది ఇష్టపడరు. ఇక ఈ పదం వింటేనే కొంత మంది అబ్బాయిలు చులకనగా చూస్తారు. కానీ ప్రతి ఆడపిల్ల జీవితంలో ప్రతి నెలా నిరంతరం సాగే ప్రక్రియ ఇది.అమ్మాయిలకు ఇదో పెద్ద సమస్య అనే చెప్పవచ్చు. ప్రతి ఆడపిల్లలకు పీరియడ్స్ వస్తాయి, ఇది ఐదు రోజుల పాటు ఉంటుంది. దీంతో వారు మానసికంగా , శారీరకంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. అందుకే ఆడపిల్ల ఉన్న ప్రతి తల్లి తన కూతురుకు పీరియడ్స్ వచ్చే ఏజ్ వచ్చింది అన్నప్పటి నుంచే వారు ఎన్నో విధాలుగా సతమతం అవుతుంటారు.మొదటి పీరియడ్ తన కూతురు ఎలా ఎదుర్కొంటుంది. భయాందోళనకు గురి అవుతుందేమో? మానసికంగా, శారీరకంగా తనను బలంగా ఎలా చేయాలి అని పలు విధాలుగా ఆలోచిస్తుంటారు. కాగా, ఇప్పుడు మొదటి పీరియడ్ గురించి ఆడపిల్లలకు ఏ వయసులో చెప్పాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఒకప్పుడు 13 ,14 వయసులో రజస్వల అయ్యేది. కానీ ఇప్పుడు తీసుకుంటున్న ఆహారం జీవనశైలి కారణంగా 9 నుంచి 13 సంవత్సరాల మధ్యనే ఆడపిల్లలకు మొదటి పీరియడ్ వస్తుంది. అందుకే ప్రతి తల్లి తన కూతురుకు మొదటి పీరియడ్ గురించి ఒక వయసు వచ్చాక చెప్పాలి. అది ఎప్పుడంటే? ఎనిమిది ఏళ్ల వయసు రాగానే ఆడపిల్లల శరీరంలో కొన్ని మార్పులు వస్తుంటాయి. అందువలన ఆ ఏజ్ లోనే తల్లి తన కూతురుకు మొదటి పీరియడ్, వజైనల్ డిశ్చార్జ్, ఛాతి వద్ద మార్పుల గురించి వివరంగా చెప్పాలంట. ముఖ్యంగా తన తల్లి కూతురితో చాలా ఫ్రీగా ఉంటూ, ఫ్రెండ్లీగా మాట్లాడాలి. ఆ సమయంలోనే పీరియడ్స్ గురించి వివరంగా చెప్పాలి. బ్లీడింగ్ అవుతుందని, దానిని చూసి భయపడకూడదు, డ్రెసింగ్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని చెప్పాలంట. ఇదే కాకుండా పీరియడ్ ప్రతి నెల వస్తుంది, ఐదు రోజుల వరకు ఉంటుంది కాబట్టి ప్రతి నెల ఈ విషయం పట్ల మానసికంగా కుంగిపోకూడదు, నీకు సౌకర్యంగా అనిపించే ప్యాడ్స్ వాడాలి, శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని.. ఆమెకు మొదటి పీరియడ్ గురించి వివరంగా చెప్పాలి. దాని వలన వారు రజస్వల అయినా మానసికంగా దృఢంగా ఉంటారు. భయాందోళనకు గురి అవుతుందేమో? మానసికంగా, శారీరకంగా తనను బలంగా ఎలా చేయాలి అని పలు విధాలుగా ఆలోచిస్తుంటారు. కాగా, ఇప్పుడు మొదటి పీరియడ్ గురించి ఆడపిల్లలకు ఏ వయసులో చెప్పాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఒకప్పుడు 13 ,14 వయసులో రజస్వల అయ్యేది.

# కమల్‌హాసన్ భారతీయుడు 2 బుకింగ్స్ షురూ ..?



కమల్‌హాసన్ టైటిల్ రోల్ పోషిస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంచైజీ మూవీ ఇండియన్ 2. స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం జులై 12న తమిళం, తెలుగుతోపాటు పలు ప్రధాన భారతీయ భాషల్లో వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా విడుదలవుతుంది. తెలుగులో భారతీయుడు 2గా విడుదల కానుంది. అయితే విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో అడ్వాన్స్ బుకింగ్స్ న్యూస్ ఒకటి తెరపైకి వచ్చింది. ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా కమల్ హాసన్ టీం. తాజా టాక్ ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో భారతీయుడు 2 బుకింగ్స్‌కు సంబంధించి అప్‌డేట్ వచ్చేసింది. తాజా సమాచారం ప్రకారం ఇవాళ సాయంత్రం నుంచి బుకింగ్ షురూ కానున్నాయట. మరి మేకర్స్ అధికారికంగా ఏదైనా వార్త అందిస్తారనేది చూడాలి. టికెట్స్ ధరలపై (స్పెషల్ షోలు) కూడా ప్రభుత్వ నిర్ణయం ఎలా ఉండబోతున్నాయన్నది తెలియాల్సి ఉంది. అవినీతి, లంచం వంటి ఇంట్రెస్టింగ్ కథాంశాల చుట్టూ తిరిగే ఈ మూవీలో ఎస్‌జే సూర్య, బాబీ సింహా, సిద్దార్థ్, సముద్రఖని, లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం, మధుబాల, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ -రెడ్ జియాంట్ మూవీస్‌పై ఉదయనిధి స్టాలిన్-సుభాస్కరన్ తెరకెక్కిస్తున్నారు. ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ సూపర్ హిట్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతున్న నేపథ్యంలో భారతీయుడు 2 సక్సెస్ అవ్వాలంటే మౌత్ టాక్ మరింత స్ట్రాంగ్‌గా ఉండాల్సిందే. మరి ప్రేక్షకుల రియాక్షన్ ఎలా ఉంటుందనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది.


# ఎన్‌బీకే 109 మూవీ షూటింగ్‌లో గాయపడ్డ బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌటెలా..!



బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌటెలా ఓ తెలుగు చిత్రంలో నటిస్తున్నది. ప్రస్తుతం చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో కొనసాగుతున్నది. అయితే, షూటింగ్‌లో ఊర్వశి తీవ్రంగా గాయపడిందని.. దాంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నట్లు సమాచారం. నందమూరి బాలకృష్ణ నటిస్తున్న చిత్రం 'ఎన్‌బీకే 109'. ఈ చిత్రంలో కీలకపాత్రలో ఊర్వశి నటిస్తున్నది. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ సైతం కనిపించనున్నారు. ఓ సన్నివేశం చిత్రీకరిస్తున్న సమయంలో ఊర్వశికి ఫ్రాక్చర్ అయ్యిందని.. అప్పటి నుంచి తీవ్రమైన నొప్పితో బాధపడుతున్నట్లు ఆమె టీమ్ తెలిపింది. ఎన్‌బీకే 109 మూవీ మూడో షెడ్యూల్ కోసం ఊర్వశి ఇటీవల హైదరాబాద్‌కు వచ్చిందని ఆమె బృందం పేర్కొంది. ప్రస్తుతం ఊర్వశి ఆరోగ్య పరిస్థితి గురించి పూర్తి సమాచారం తెలియాల్ని ఉన్నది. బాలకృష్ణ-బాబి కాంబోలో ఈ మూవీ తెరకెక్కుతున్నది. 'ఎన్‌బీకే 109' వర్కింగ్ టైటిల్. బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా వీడియో గ్లింప్స్ విడుదల చేయగా.. అభిమానుల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. ఈ మూవీలో ఊర్వశి రౌటెలాతో పాటు బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్, చాందిని చౌదరీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సితారా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. కాగా, మ్యూజిక్ సంచలనం ఎస్ఎస్ తమన్ సంగీతం అందిస్తున్నారు. ఊర్వశి ప్రస్తుతం బాలకృష్ణ మూవీతో పాటు సన్నీ డియోల్ 'బాప్'.. మిథున్ చక్రవర్తి, సంజయ్‌దత్, రణదీఫ్ హుడాతో 'ఇన్‌స్పెక్టర్ అవినాశ్-2' చిత్రాల్లో నటిస్తున్నది.




# తంగలాన్ విక్రమ్‌కు పూర్వవైభవం తెస్తుందా?



తెలుగు ,తమిళ ప్రేక్షకులకు సుపరిచితుడైన కథానాయకుడు చియాన్ విక్రమ్. తాను ఎంపిక చేసుకొనే సినిమా పాత్రలు చాలా వైవిధ్యంగా ఉంటాయి. తమిళంలో పితామగన్ (శివ పుత్రుడు) సినిమాకు ఉత్తమ జాతీయ అవార్డు వచ్చిన సంగతి తెలిసిందే. తెలుగు, తమిళ భాషల్లో అపరిచితుడు సినిమా చాలా ఘన విజయం సాధించింది. ఐ సినిమా కమర్షియల్ గా పెద్ద విజయం సాధించలేదు. ఆయన నటనకు మంచి పేరు వచ్చింది. కానీ సినిమా అంత సక్సెస్ అవ్వలేక పోయింది. ఈ మధ్య కాలంలో విక్రమ్‌కు ఒక్క కమర్షియల్ హిట్ కూడా దక్కలేదు. అయితే తాజాగా తను నటిస్తున్న పీడియారికల్ యాక్షన్ మూవీ – తంగలాన్ – పైనే విక్రమ్ తన ఆశలన్నీ పెట్టుకున్నాడు. ఈ చిత్రం హీరోగా తనకు పూర్వవైభవం తెచ్చిపెడుతుందని విక్రమ్ నమ్ముతున్నాడు. ఈ చిత్రానికి దర్శకుడు పా రంజిత్. ఈ సినిమా తనకు కమర్షియల్‌గా చాలా పెద్ద హిట్ కావాలని ఎదురు చూస్తున్నారు విక్రమ్. ఈ సినిమా కోసం హీరో విక్రమ్ ఎంతగానో హార్డ్ వర్క్ చేశారని తెలుస్తుంది. ఆయన చాలా బరువు తగ్గారు. ఈ చిత్రంలో ఒక అటవిక తెగకు చెందిన వ్యక్తిగా విక్రమ్ చాలా వైవిధ్యంగా కనిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల విడుదలైన టీజర్ అందర్ని ఆకట్టుకుంది. అంతేకాదు ఈ సినిమాలోని పాత్ర కోసం ఆయన విక్రమ్ మారిన తీరు ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరుస్తుంది. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందింది. తంగలాన్ – సినిమా త్వరలోనే వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు సిద్దంగా ఉంది. ఈ సినిమా స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కే ఈ జ్ఞానవేల్ నిర్మిస్తున్నారు. తంగలాన్ – సినిమాలో విక్రమ్ సరసన పార్వతి తిరువోతు, మాళవిక మోహనన్ కథానాయికలుగా నటిస్తున్నారు.

# ఓలా వచ్చేసింది.. ఇక గూగుల్ కు దబిడి దిబిడే..




టెక్నాలజీలో గూగుల్ పెద్దన్న. క్రోమ్ మంచి మొదలు పెడితే మ్యాప్స్ వరకు గూగుల్ అడుగుపెట్టని రంగం అంటూ లేదు. అందుకే గూగుల్ కంటే ముందు ఉన్న సంస్థలు..దానితో పోటీ తట్టుకోలేక పెట్టే బేడా సర్దేసుకున్నాయి..యాహూ ఇలాంటి సంస్థ తన ద్వారాలను మూసేసే పనిలో ఉంది. అయితే తొలిసారిగా గూగుల్ కు ఓ కంపెనీ ఛాలెంజ్ విసురుతోంది%\`% మేము వచ్చేస్తున్నాం.. దమ్ముంటే కాస్కో అంటూ హెచ్చరికలు జారీ చేస్తోంది.. ఇంతకీ ఆ కంపెనీ ఏంటి? గూగుల్ కు ఎందుకు సవాళ్లు విసురుతోందంటే.. మిగతా అన్ని విషయాల్లో కంటే మ్యాప్స్ విభాగంలో గూగుల్ చాలా బాగా క్లిక్ అయింది. కొన్ని కొన్ని సార్లు ఇది విఫలమైంది. అయినప్పటికీ మ్యాప్స్ విభాగం గూగుల్ కు భారీగా ఆదాయాన్ని తెచ్చిపెడుతోంది. అయితే ఈ విభాగంలో పోటీ సంస్థలు లేకపోవడంతో గూగుల్ కు కలసి వస్తోంది. పైగా ఇందులో రకరకాల ఫీచర్లు యూజర్లకు సరికొత్త అనుభూతిని ఇస్తున్నాయి. అందువల్లే గూగుల్ మ్యాప్స్ తిరుగులేని స్థాయిలో ఆదరణ పొందుతున్నది. అమెరికా నుంచి ఆఫ్రికా వరకు గూగుల్ మ్యాప్స్ తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాక మానదు. అయితే తొలిసారిగా గూగుల్ మ్యాప్స్ కు ప్రముఖ ఆన్ లైన్ ట్రాన్స్ పోర్ట్ సంస్థ ఓలా ఛాలెంజ్ విసురుతోంది. గూగుల్ మ్యాప్స్ కు ప్రత్యామ్నాయంగా ఓలా మ్యాప్స్ తీసుకొస్తోంది. దీనిని ఆ సంస్థ సీఈవో భావిష్ అగర్వాల్ తెలిపారు.."గతంలో మ్యాప్స్ కోసం ప్రతి ఏడాది 100 కోట్ల వరకు చెల్లించేవాళ్లం. ఇకనుంచి ఆ ఖర్చు ఉండదు. ఓలా యాప్ యూజర్లు వెంటనే దానిని అప్డేట్ చేసుకోవాలి. ఈ మ్యాప్స్ లో స్ట్రీట్ వ్యూ కనిపిస్తుంది. ఇండోర్ ఇమేజ్ దర్శనమిస్తుంది. త్రీడీ మ్యాప్ సౌలభ్యం లభిస్తుంది. డ్రోన్ మ్యాప్ అందుబాటులోకి వస్తుంది. అయితే ఇవన్నీ సాధ్యమైనంత త్వరలో యూజర్లకు అందిస్తామని" భావిశ్ అగర్వాల్ చెబుతున్నారు. ఓలా గేమ్ చేంజర్ లాగా దీన్ని తీసుకురావడంతో.. గూగుల్ గుత్తాధిపత్యానికి చెక్ పడుతుందని టెక్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దమ్ముంటే కాస్కో అంటూ హెచ్చరికలు జారీ చేస్తోంది.. ఇంతకీ ఆ కంపెనీ ఏంటి? గూగుల్ కు ఎందుకు సవాళ్ల విసురుతోందంటే.. మిగతా అన్ని విషయాల్లో కంటే మ్యాప్స్ విభాగంలో గూగుల్ చాలా బాగా క్లిక్ అయింది. కొన్ని కొన్ని సార్లు ఇది విఫలమైంది.

## వేరియంట్ లో దూసుకెళ్తున్న ఈ కారు గురించి తెలుసా?





కారు కొనాలని అనుకున్నా ఎక్కువగా SUV కార్ల వైపై మొగ్గు చూపుతున్నారు. దీంతో ఈ వేరింట్ లను అందుబాటులోకి తీసుకొచ్చిన కంపెనీ సేల్స్ వివరీతంగా పెరుగుతున్నాయి.బూట్ స్పేస్ తో పాటు బాహుబలి లాంటి ఇంజిన్, హ్యాచ్ బ్యాక్ కంటే అదనపు ఫీచర్లు ఉండడం వల్ల ఎస్ యూవీ కార్ల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఇటీవల ఎస్ యూవీ వేరియంట్ లో ఓ మోడల్ ను వినియోగదారులు ఆదరిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ కారు అమ్మకాల్లో వృద్ధి సాధిస్తోంది. ఇంతకీ ఆ కారు ఏదంటే?దేశీయ మార్కెట్లో హ్యుందాయ్ కంపెనీ ప్రత్యేకంగా నిలుస్తోంది. ముఖ్యంగా ఎస్ యూవీ వేరియంట్ లను తీసుకురావడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ఇందులో భాగంగా ఈ కంపెనీ నుంచి రిలీజ్ అయిన క్రెటా ది బెస్ట్ మోడల్ గా నిలిచింది. ఇటీవల 2024 త్రైమాసిక ఫలితాలను రిలీజ్ చేసింది. ఇవి గత ఏడాది కంటే 5.68 శాతం వృద్ధి సాధించినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలోనే కంపెనీ 91 వేల యూనిట్ల అమ్మకాలు నమోదు చేసింది. గత ఏడాది జనవరి %-% జూన్ మధ్య జరిగిన అమ్మకాలను ఈ ఏడాది ఇదే కాలంలో విక్రయాలను పోలిస్తే 11 శాతం వృద్ధి సాధించినట్లు తెలుస్తోంది. హ్యుందాయ్ కి చెందిన కార్లలో క్రెటా ప్రత్యేకంగా నిలుస్తోంది. క్రెటా మొత్తం 7 వేరియంట్లలో అందుబాటులో ఉంది. అయితే ఫీచర్ల, డిస్కొంట్ల ఆధారంగా ఒక్కో వేరియంట్ ఒక్కో ధరను కలిగి ఉంది. లేటేస్ట్ గా క్రెటా ఫేస్ లిఫ్ట్ అమ్మకాలు ఊపందుకున్నాయి. ఈ మోడల్ లో 10.25 అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్ ప్లేను కలిగి ఉంది.క్లైమేట్ కంట్రోల్ తో పాటు డ్యూయెల్ జోన్ ఏసీ ఉన్నాయి. సేఫ్టీ కోసం 360 డిగ్రీ కెమెరా, అడ్వాన్స్ డ్ డ్రైవర్ అసిస్టె సిస్టమ్ ఉన్నాయి. పనోరమిక్ సన్ రూఫ్, వైర్ లెస్ ఛార్జర్ వంటివి ఆకర్షిస్తాయి. అయితే 2024 జూలైలో క్రెటా స్పోర్టియట్ మోడల్ ఎన్ లైన్ ను రిలీజ్ చేసింది.

## ఆ బ్యాంకులపై ఆర్బీఐ కొరడా ఏకంగా లైసెన్స్ రద్దు!




దేశ ఆర్థిక వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూడడంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) చాలా కీలకంగా వ్యవహరిస్తుంది. దేశంలో డబ్బు ప్రవాహాన్ని నియంత్రించడం, ద్రవోల్బణం లేకుండా చూడడం, వివిధ బ్యాంకులకు సహాయ సహకారాలు అందజేయడం దీని ప్రధాన విధులు. తద్వారా దేశంలో ఆర్థిక స్థిరత్వం కలగడం, అభ్యున్నతి దిశగా పయనించడానికి అవకాశం కలుగుతుంది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా దేశంలోని వివిధ బ్యాంకుల కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. వాటికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుంది. ఒకవేళ ఆ బ్యాంకులు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా ఇటీవల పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ.1.31 కోట్ల జరిమానా విధించింది. అలాగే షింషా సహకార బ్యాంకు లైసెన్స్ ను రద్దు చేసింది. ఆయా బ్యాంకులు నిబంధనలను సక్రమంగా పాటించకపోవడంతో ఈ చర్యలు తీసుకుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్బీ) రుణాలు, అడ్వాన్స్ లు, కేవైసీకి సంబంధించి కొన్ని నిర్దిష్ట ఆదేశాలను పాటించలేదు. ఆ బ్యాంక్ ను 2022 మార్చి 31న తనిఖీ చేసినప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఈ విషయాన్ని గమనించింది. వాటిపై సమాధానం చెప్పాలని బ్యాంకుకు నోటీసులు జారీ చేసింది. దానికి పీఎన్బీ నుంచి వచ్చిన ప్రత్యుత్తరాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత జరిమానా విధించింది. సబ్సిడీలు / వాపసులు / రీయింబర్స్‌మెంట్ల ద్వారా ప్రభుత్వం నుంచి స్వీకరించదగిన మొత్తాలకు వ్యతిరేకంగా రెండు రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోని కార్పొరేషన్లకు వర్కింగ్ క్యాపిటల్ డిమాండ్ రుణాలను పీఎన్బీ మంజూరు చేసినట్లు ఆర్బీఐ గుర్తించింది. అలాగే కొన్ని ఖాతాలలో వ్యాపార సంబంధాల సమయంలో కస్టమర్ల గుర్తింపు, వారి చిరునామాలకు సంబంధించిన రికార్డులను భద్రపరచడంలో విఫలమైంది. ఒకవేళ ఆ బ్యాంకులు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా ఇటీవల పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ.1.31 కోట్ల జరిమానా విధించింది. అలాగే షింషా సహకార బ్యాంకు లైసెన్స్ ను రద్దు చేసింది. ఆయా బ్యాంకులు నిబంధనలను సక్రమంగా పాటించకపోవడంతో ఈ చర్యలు తీసుకుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్బీ) రుణాలు, అడ్వాన్స్ లు, కేవైసీకి సంబంధించి కొన్ని నిర్దిష్ట ఆదేశాలను పాటించలేదు.

## టాటా కర్వ్ ఈవీ ఫస్ట్ టీజర్ విడుదల..!





ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ టాటా మోటార్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నా టాటా కర్వ్ ఈవీపై ఒక కీలక అప్డేట్ ని విడుదల చేసింది. ఈ ఎలక్ట్రిక్ కూపే ఎస్‌యూవీకి సంబంధించిన మొదటి టీజర్‌ని రివీల్ చేసింది.ఫలితంగా ఈ ఎలక్ట్రిక్ వెహికిల్‌పై అంచనాలు కూడా మరింత పెరిగాయి. కాంపాక్ట్ ఎస్‌యూవీ సెగ్మెంట్ లో కొత్త డిజైన్ ట్రెండ్‌గా భావిస్తున్న ఈ టాటా కర్వ్ ఈవీ కూపే సిల్హౌట్‌ను టీజర్ వీడియోలో చూడవచ్చు. మరి ఇందుకు సంబంధించి మరిన్ని వివరాల్లోకి వెళితే.. టాటా కర్వ్ ఈవీని మొదటిసారిగా 2022 లో కాన్సెప్ట్ మోడల్ గా ప్రదర్శించింది దిగ్గజ ఆటోమొబైల్ సంస్థ. ఇకపోతే తాజాగా లాంచ్ అయిన టీజర్ ని చూస్తుంటే కాన్సెప్ట్ వర్షెన్ లోని చాలా భాగాలు ప్రొడక్షన్ వెర్షన్ లో కూడా కనిపిస్తాయని స్పష్టం అవుతోంది. ఈ ఈవీలో కనెక్టెడ్ ఎల్ఈడీ టెయిల్ లైట్లను టీజర్‌లో ఆవిష్కరించగా, ఫ్లష్ ఫిట్టింగ్ డోర్ హ్యాండిల్స్ ను కాన్సెప్ట్ లో ఇప్పటికీ కూడా ఉంది. కొత్త టాటా కర్వ్ ఈవీ సరికొత్త యాక్టి ఈవీ ప్లాట్‌ఫామ్ పై ఆధారపడి ఉంటుంది. దీనిని ఎలక్ట్రిక్ వాహనాల కోసం ప్రత్యేకంగా రూపొందించింది. మరి ఇందుకు సంబంధించి మరిన్ని వివరాల్లోకి వెళితే.. టాటా కర్వ్ ఈవీని మొదటిసారిగా 2022 లో కాన్సెప్ట్ మోడల్ గా ప్రదర్శించింది దిగ్గజ ఆటోమొబైల్ సంస్థ. ఇకపోతే తాజాగా లాంచ్ అయిన టీజర్ ని చూస్తుంటే కాన్సెప్ట్ వర్షెన్ లోని చాలా భాగాలు ప్రొడక్షన్ వెర్షన్ లో కూడా కనిపిస్తాయని స్పష్టం అవుతోంది. ఈ ఈవీలో కనెక్టెడ్ ఎల్ఈడీ టెయిల్ లైట్లను టీజర్‌లో ఆవిష్కరించగా, ఫ్లష్ ఫిట్టింగ్ డోర్ హ్యాండిల్స్ ను కాన్సెప్ట్ లో ఇప్పటికీ కూడా ఉంది. టాటా పంచ్ ఈవీ కొత్త ప్లాట్‌ఫామ్‌పై ఆధారపడిన మొదటి మోడల్. నెక్సాన్ ఈవీలో చూసినట్లుగా స్టార్టప్ సీక్వెన్స్ కోసం యానిమేటెడ్ లైట్లు కూడా ఉంటాయని తెలుస్తోంది. ఇకపోతే ఈ టాటా కర్వ్ ఈవీ ఫీచర్ల విషయానికి వస్తే.. ఈ టాటా కర్వ్ మొదట ఈవీగా బయటకు వస్తుంది. అనంతరం ఐసీఈ ఇంజిన్‌తో కూడిన మోడల్ లాంచ్ అవుతుంది. సాధారణంగా ఎప్పుడు ఐసీఈ మోడల్ ని లాంచ్ చేస్తుంది టాటా మోటార్స్. ఇక ఈ టాటా కర్వ్ ఈవీ కూపే ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ లో 10.25 ఇంచ్ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్, జేబీఎల్ సౌండ్ సిస్టమ్, పనోరమిక్ సన్‌రూఫ్ తదితర ఫీచర్లు ఉండనున్నాయి.

## దేశ ప్రజలకు గుడ్‌న్యూస్.. కీలక నిర్ణయం దిశగా మోడీ సర్కార్..



మోదీ ప్రభుత్వం జులై 23, 2024న మూడోసారి తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఈ పూర్తి బడ్జెట్ నుంచి అందరూ ఏదో ఒకటి ఆశిస్తున్నారు. సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు. ప్రజా ఆధారిత పథకాల కోసం డబ్బును విరివిగా ఖర్చు చేయడం అవసరం. అందుకే, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన, ఆయుష్మాన్ భారత్ యోజన గురించి పెద్ద అప్‌డేట్ వస్తోంది. ఒక నివేదిక ప్రకారం, ఆయుష్మాన్ భారత్ యోజన బీమా కవర్ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. పీటీఐ నివేదిక ప్రకారం.. ఎన్డీయే ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్-ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కింద లబ్ధిదారుల సంఖ్యను, బీమా మొత్తాన్ని పెంచడాన్ని పరిశీలిస్తోంది.

## ఈ సీజన్‌లో ఏసీ ఏ ఉష్ణోగ్రతలో ఉంచాలి?



రుతుపవనాల రాక, భారీ వర్షాలు కురుస్తుండడంతో వేడి నుంచి కొంత ఉపశమనం లభించింది. అయితే ఫ్యాన్లు, కూలర్లు, ఎయిర్ కండీషనర్లు ఇంకా అవసరం. మొదట విపరీతమైన వేడి, ఇప్పుడు కురుస్తున్న వర్షాల కారణంగా తేమశాతం పెరగడం ప్రజలను ఇబ్బంది పెడుతోంది.మీ ఇంట్లో ఎయిర్ కండిషన్ ఉంటే, ఈ వార్త మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వర్షాకాలంలో ఏసీ ఉష్ణోగ్రతకు సంబంధించిన గొప్ప సమాచారాన్ని అందిస్తున్నాము. వేసవి కాలంలో గాలిని చల్లబరచడానికి, గదిని వేగంగా చల్లబరచడానికి వివిధ ఉష్ణోగ్రతలలో ఏసీని నడుపుతుంటారు. కానీ, వర్షాకాలంలో మనం ఏసీ ఉష్ణోగ్రతను కొద్దిగా మార్చాలి. ఈ సీజన్‌లో మనం హాట్ టిప్స్ పాటించలేము.చాలా మంది ప్రజలు మే-జూన్ నెలలలో 20 లేదా అంతకంటే తక్కువ ఉష్ణోగ్రత వద్ద ఏసీని నడుపుతారు. ఏసీకి అనువైన ఉష్ణోగ్రత 24 డిగ్రీలు. అలాగే దానిని ఈ ఉష్ణోగ్రత వద్ద అమలు చేయాలి. కానీ, ఇది వేసవి కాలం కోసం. వర్షాకాలంలో మీరు ఏసీ ఉష్ణోగ్రతను కూడా మార్చాలి.

## భారత ఈవీ మార్కెట్‌లో ఇటాలియన్ బ్రాండ్ గ్రాండ్ ఎంట్రీ..



ఇటాలియన్ ఎలక్ట్రిక్ టూ వీలర్ బ్రాండ్ వీఎల్‌ఎఫ్ మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో తయారీ హబ్‌ను ఏర్పాటు చేయాలనే యోచనతో భారత మార్కెట్లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. వీఎల్‌ఎఫ్ తయారీ, పంపిణీని నిర్వహించడానికి కేఏడబ్ల్యూ వెలోస్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో జట్టుకట్టింది. అత్యాధునిక తయారీ సౌకర్యం ఈ ప్రాంతంలో కేఏడబ్ల్యూ గ్రూప్‌నకు సంబంధించిన విస్తృతమైన ఆరు దశాబ్దాల తయారీ అనుభవాన్ని ప్రభావితం చేస్తుంది. వీఎల్‌ఎఫ్ దాని ఐకానిక్‌ని ప్రారంభించాలని యోచిస్తోంది. ఈ సంవత్సరం పండుగల సీజన్ నాటికి ఈ స్కూటర్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. సరసమైన ధరలో ప్రీమియం రైడింగ్ అనుభవాన్నిచ్చేలా ఈ స్కూటర్ రూపొందించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భారత్‌లో వీఎల్‌ఎఫ్ ఈవీ లాంచ్ గురించి వివరాలను తెలుసుకుందాం. 1993లో ప్రఖ్యాత డిజైనర్ అలెశాండ్రో టార్టరిని స్థాపించారు. వీఎల్‌ఎఫ్ ఉత్పత్తులు వారి బలమైన వ్యక్తిత్వం, ప్రత్యేకమైన డిజైన్‌కు ప్రసిద్ధి చెందాయి. అత్యంత పోటీ, నిరంతరం అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లో, మేము స్టైలిష్, బలమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉండే ఉత్పత్తులను సృష్టిస్తామని అలెశాండ్రో టార్టరిని తెలిపారు.

# వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం



హైదరాబాద్: బల్కంపేట ఎల్లమ్మ కల్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. కల్యాణ మహోత్సవానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అమ్మవారికి ప్రభుత్వం తరపున మంత్రి కొండా సురేఖ పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని 27 చీరలు, స్వామివారికి 11 పంచెలతో అలంకారం చేశారు. బల్కంపేట ఎల్లమ్మను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మీ, రాజకీయ నేతలు దర్శించుకున్నారు. పొన్నం ప్రభాకర్ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పొన్నానికి స్వాగతం పలికే సమయంలో స్వల్పంగా తోపులాట జరిగింది. దీంతో ప్రొటోకాల్ పాటించకపోవడంతో పొన్నం అలకబూనారు. కలెక్టర్ అనుదీప్‌కు పొన్నం ప్రభాకర్ ఫోన్ చేసి అసహనం వ్యక్తం చేశారు.

# అమెరికాలో నలుగురు తెలుగువారు అరెస్టు



హూస్టన్: అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో ఒక ఇంట్లో మానవ అక్రమ రవాణా రాకెట్‌ను నడుపుతున్న ఒక మహిళతోసహా నలుగురు భారతీయ–అమెరికన్లను పోలీసులు అరెస్టు చేశారు. ఆ ఇంట్లో అక్రమంగా భారత్ నుంచి రవాణా చేసినట్లుగా అనుమానిస్తున్న 15 మంది మహిళలు లభించినట్లు ప్రిన్స్‌టన్ పోలీసు శాఖ తమ దర్యాప్తు వివరాలను వెల్లడించింది. మార్చిలో అరెస్టు చేసిన చందన్ దాసిరెడ్డి(24), ద్వారకా గుండా(31), సంతోష్ కట్కూరి(31), అనీల్ మాలె(37)పై మానవ అక్రమ రవాణాకు పాల్పడినట్లు తాజాగా అభియోగాలను పోలీసులు నమోదు చేశారు. త్వరలో మరికొన్ని అరెస్టులు జరగనున్నట్లు పోలీసులను ఉటంకిస్తూ ఫాక్స్4న్యూస్ పోర్టల్ సోమవారం రాత్రి తెలిపింది. ఒకే ఇంట్లో ప్రిన్స్‌టన్ లోని కొల్లిన్ కౌంటీలోగల గిన్స్‌బోర్గ్ లేన్‌లోని ఒక ఇంట్లో నేల మీదనే బలవంతంగా నిద్రిస్తున్న 15 మంది యువతులను పోలీసులు కనుగొన్నారు. ఆ ఇంట్లో ఫర్నీచర్ ఏదీ లేదని, కంప్యూటర్లు, లాప్‌టాప్‌లు తదితర ఎలెక్ట్రానిక్ వస్తువులతో.పాటు దుప్పట్లు మాత్రం ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఒక పెస్ట్(చెదలు) కంట్రోల్ కంపెనీ ఇచ్చిన సమాచారం ఆధారంగా ఆ ఇంటిపై పోలీసులు దాడి జరిపి సోదాలు చేయడంతో ఈ మానవ అక్రమ రవాణా వ్యవహారం బయటపడింది. పెస్ట్ కంట్రోల్ కంపెనీకి చెందిన ఒక ఇన్‌స్పెక్టర్ ఆ ఇంటికి వెళ్లగా ఒక్కో రూములో ముగ్గురు నుంచి ఐదుమంది మహిళలు నేలమీద పడుకుని నిద్రించడాన్ని చూశారు. పెద్ద సంఖ్యలో సూట్‌కేసులు ఉండడాన్ని కూడా ఆయన గమనించారు. వెంటనే ఆయన పోలీసులకు సమాచారం అందచేశారు. మార్చి 13న ప్రిన్స్‌టన్ పోలీసు శాఖ తన అధికారులను సంతోష్ కట్కూరీ ఇంటికి వారెంట్‌తోసహా వెళ్లారు. ఆ ఇంట్లో కనిపించిన 15 మంది యువతులను ప్రశ్నించగా కట్కూరీకి చెందిన అనేక డొల్ల కంపెనీలలో పనిచేస్తున్నట్లు వారు చెప్పారు. ఆ కంపెనీలకు కట్కూరీతోపాటు ఆయన భార్య ద్వారకా గుండా యజమానిగా ఉన్నారని పోలీసులు తెలిపారు. ఆ ఇంట్లో నుంచి అనేక లాప్‌టాప్‌లు, సెల్ ఫోన్లు, ప్రింటర్లు, నకిలీ డాక్యుమెంట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రిన్స్‌టన్, మెలిస్సా, మెక్ కిన్నే తదితర అనేక ప్రదేశాలలో ఆ యువతుల చేత బలవంతంగా పనిచేయిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. మరో 100 మందికి పైగా ఈ రాకెట్‌లో ఉన్నారని, వారిలో సగం మంది బాధితులు ఉండవచ్చని ప్రిన్స్‌టన్ పోలీసు సార్జెంట్ కారోలిన్ క్రాఫోర్డ్ తెలిపారు. అయితే భారత్ నుంచి అక్రమంగా రవాణా చేసి తీసుకువచ్చిన ఆ యువతుల చేత బలవంతంగా ఎటువంటి పనులు చేయిస్తున్నదీ పోలీసులు వెల్లడించలేదు.

# కానిస్టేబుల్ అభ్యర్థులకు శుభవార్త




హైదరాబాద్: తెలంగాణలో కానిస్టేబుల్ శిక్షణకు ఎంపికై అనివార్య కారణాల వల్ల హాజరుకాలేక పోయిన 130 మంది అభ్యర్థులకు పోలీసు శాఖ శుభవార్త తెలిపింది. అభ్యర్థులకు మరోసారి అవకాశం కల్పిస్తున్నట్లు అదనపు డీజీ (ట్రైనింగ్) అభిలాష బిస్త్ ఒక ప్రకటనలో వెల్లడించారు. వీరికి జులై 22 నుంచి శిక్షణ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీసు నియామక మండలి సివిల్, ఎఆర్, రాష్ట్ర విభాగాలలో ఉద్యోగాలకు అభ్యర్థులను టిఎస్ఎల్‌పిఆర్‌బి ఎంపిక చేసిన సంగతి విదితమే. అభ్యర్థులకు గత ఫిబ్రవరిలో శిక్షణ ప్రారంభించారు. అయితే కొంతమంది అభ్యర్థులు పలు టెక్నికల్ కారణాల వల్ల శిక్షణకు హాజరు కాలేకపోయారు. అయితే జులై 22 నుంచి వీరికి శిక్షణ ప్రారంభం కానుంది. మొత్తం 9 నెలలు పాటు శిక్షణ కొనసాగనుంది. శిక్షణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్ని జిల్లాల ఎస్పిలు, కమిషనర్లను ఆమె కోరారు. తెలంగాణలో మొత్తం 16,604 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 2022 ఏప్రిల్‌లో నోటిఫికేషన్ జారీ కాగా.. 15,750 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఇందులో 5,010 పోస్టులు టిఎస్ఎస్పి కానిస్టేబుల్ పోస్టులున్నాయి. తెలంగాణలో పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు గత ఫిబ్రవరి 21 నుంచి శిక్షణ ప్రారంభమైన సంగతి విదితమే. రాష్ట్రవ్యాప్తంగా 28 కేంద్రాల్లో శిక్షణ నిర్వహించారు. హైదరాబాద్‌లోని రాజాబహదూర్ వెంకట్రామారెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీతోపాటు టిఎస్ఎస్పి బెటాలియన్లు, పోలీస్ శిక్షణ కళాశాలలు, జిల్లా శిక్షణ కేంద్రాలు, నగర శిక్షణ కేంద్రాల్లో శిక్షణ ఇచ్చారు. సివిల్, ఏఆర్, ఎస్ఏఆర్ సీపీఎల్, టీఎస్ఎస్పీ విభాగాలకు సంబంధించి మొత్తం 13,444 మంది కానిస్టేబుళ్లను ఎంపిక చేశారు. అయితే రాష్ట్రంలోని శిక్షణ కేంద్రాల్లో 11 వేల మందికి సరిపడా వసతులు మాత్రమే ఉన్నాయి. దీంతో టిఎస్ఎస్పి విభాగానికి చెందిన 5,010 మందికి కానిస్టేబుళ్లకు తాత్కాలికంగా వాయిదా వేసి, మిగిలిన వారికి శిక్షణ ప్రారంభించారు. ఆ తర్వాత వారికి శిక్షణ కొనసాగించారు. తాజాగా మిగిలిన వారికి శిక్షణకు సంబంధించిన పోలీసు నియామక బోర్డు కీలక ప్రకటన చేసింది. వివిధ కారణాలతో హాజరుకాని 130 మందికి రాష్ట్ర పోలీస్ అకాడమీ ఆహ్వానం పంపింది. వీరంతా ఈ నెల 22 లోపు ఆయా శిక్షణ కేంద్రాల్లో రిపోర్టు చేయాలని కోరింది. తెలంగాణలో కానిస్టేబుల్ మెయిన్ పరీక్షల ఫలితాలు గతేడాది మే 30న వెలువడిన సంగతి విదితమే. తుది రాతపరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నేపథ్యం, నేరచరిత్ర గురించి ఆరా తీసి ఎంపికైన వారి తుది జాబితాను పోలీసుశాఖ వెల్లడించింది. తుది ఫలితాలకు సంబంధించి ఎస్‌సీటీ పోలీసు కానిస్టేబుల్ సివిల్, ట్రాన్స్‌పోర్టు కానిస్టేబుల్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు 98,218, ఎస్‌సీటీ ఎస్ఐ సివిల్ పోస్టులకు 43,708, ఎస్‌సీటీ పోలీసు కానిస్టేబుల్ ఐటీ అండ్ సీవో ఉద్యోగాల్కు 4,564, ఎస్‌సీటీ ఎస్ఐ ఐటీ అండ్ సీవో పోస్టులకు 729, ఎస్‌సీటీ పోలీసు కానిస్టేబుల్ డ్రైవర్, డైవర్ ఆపరేటర్ ఉద్యోగాలకు 1,779బీ ఎస్‌సీటీ ఏఎస్ఐ ఎఫ్‌పీబీ ఉద్యోగాలకు 1,153బీ ఎస్‌సీటీ ఎస్ఐ పీటీవో ఉద్యోగాలకు 463, ఎస్‌సీటీ పీసీ మెకానిక్ పోస్టులకు 238 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. వీరి నుంచి 13,444 మంది కానిస్టేబుల్ శిక్షణకు పోలీసు శాఖ ఎంపిక చేసింది.

## కలెక్టర్ జి.రాజకుమారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి...

**నంద్యాల:** నంద్యాల జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. బైరెడ్డి శబరి మర్యాదపూర్వకంగా కలిచారుజిల్లా రైతులకు పంటలు సాగుచేసుకునేందుకు సాగునీరు అందించాలని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమస్య లేకుండా చూడాలని ఎంపీ శబరి జిల్లా కలెక్టర్ రాజకుమారిని కోరారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఎంపీ శబరి విలేకరులతో మాట్లాడుతూ గత ఇదేళ్ళ వైసీపీ పాలనలో జిల్లాలోని కేసి కెనాల్, తెలుగుగంగా, ఎస్ ఆర్ బి సి ఆయకట్టు రైతులకు సక్రమంగా సాగునీరు అందించక అనేక కష్టాలు పడ్డారని, పంటలు ఎండిపోయిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని, రైతులకు సాగునీరు ఇవ్వలేం అంటూ అధికారుల ద్వారా రైతులకు నోటీసులు ఇచ్చిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందని శబరి విమర్శించారు. గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా టీడీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

## చైనా సైబర్ నేరగాళ్లు బరితెగింపు..

# భారతీయ మహిళల అక్రమ రవాణా

- విదేశాల్లో ఉద్యోగాల పేరిట ట్రాప్ - కాంబోడియాకు భారతీయ మహిళల అక్రమ రవాణా
- వారితో న్యూడ్ కాల్స్ చేయిస్తూ స్వదేశంలో హనీట్రాప్‌కు తెగబడుతున్న వైనం
- బాధితుల్లో తెలుగు రాష్ట్రాల మహిళలు



హైదరాబాద్: చైనా సైబర్ నేరగాళ్లు మరింతగా బరితెగిస్తున్నారు. భారతీయ మహిళలను కాంబోడియాకు అక్రమ రవాణా చేసి భారీగా సొమ్ములు దండుకుంటున్నారు. భారతీయ మహిళలతో స్వదేశంలో ఉన్న వాళ్లకు న్యూడ్ కాల్స్ చేయిస్తూ హనీట్రాప్‌కు తెగబడుతున్నారు.. అలా న్యూడ్ కాల్స్‌తో పైసా వసూలు చేస్తున్నారు. చైనా సైబర్ నేరగాళు వినూత్న మార్గాల్లో భారతీయులను టార్గెట్ చేస్తున్నారు. విదేశాల్లో ఉద్యోగాల పేరిట యూత్‌ను ట్రాప్ చేస్తున్నారు. ఐటి ఉద్యోగాల పేరుతో కాంబోడియా రాజధాని నామ్‌ఫెన్‌కు తరలిస్తున్నారు.

ఉద్యోగాల పేరుతో భారతీయుల దగ్గర డబ్బులు వసూలు చేసి అడ్డమైన పనులు చేయిస్తున్నారు. ప్రకాశ్ అనే తెలుగు యువకుడు కాంబోడియాలో ఇలాగే చిక్కుకు పోయాడు. తమిళనాడులో ఉన్న తన సోదరికి సెల్ఫీ పంపి బాధను వెల్లడించాడు. భారత ఎంబసి సాయంతో అతడు స్వదేశానికి తిరిగి వచ్చాడు. అయితే కాంబోడియాలో ఇంకా 3000 మంది భారతీయులు చిక్కుకున్నారని, వాళ్లను సైబర్ బానిసల్లా మార్చారని ప్రకాశ్ వెల్లడించాడు. భారతీయ యువతులను బంధించి న్యూడ్ కాల్స్ చేయిస్తున్నారని ఆరోపించాడు. సైబర్ బానిసలతో డబ్బును సంపాదిస్తున్న చైనా స్కామర్లు తొలుత ఆ సొమ్మును క్రిప్టో కరెన్సీగా మారుస్తున్నారు. తరవాత అమెరికా డాలర్లుగా కన్వర్ట్ చేస్తున్నారు. డాలర్లను చైనీస్ యువాన్ కరెన్సీగా మార్చి స్వదేశానికి తరలిస్తున్నారు. ఈ సైబర్ నేరగాళ్ల ఆగడాలను సివిల్ ఇంజినీరింగ్‌లో బి.టెక్ చేసిన మున్షీ ప్రకాష్ కళ్లకు కట్టినట్లు వెల్లడిం చారు. హైదరాబాద్‌కు చెందిన ఐటీ సంస్థలో ఉద్యోగం చేస్తున్న ప్రకాష్ విదేశాల్లో ఉపాధి కోసం అనేక జాబ్ సైట్‌లలో తన ప్రొఫైల్‌ను పోస్ట్ చేశాడు. అతనికి ఆస్ట్రేలియాలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ కంబోడియాలో ఒక ఏజెంట్ విజయ్ నుండి కాల్ వచ్చింది. ఆస్ట్రేలియా వెళ్లే ముందు తన ట్రావెల్ హిస్టరీని అందించాలని ఆ వ్యక్తి కోరాడని, మలేషియా వెళ్లేందుకు టిక్కెట్లు ఇప్పించాడని ప్రకాష్ చెప్పాడు. మార్చి 12న, మహబూ బాబాద్‌లోని బయ్యారం మండలానికి చెందిన ప్రకాష్‌ను నమ్‌పెన్‌కు తీసుకెళ్లారు, అక్కడ విజయ్ స్థానిక ప్రతినిధి అతని నుండి రూ.85,000 విలువైన అమెరికన్ డాలర్లను తీసుకున్నాడు. తర్వాత చైనా జాతీయులు నా పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. నన్ను క్రోంగ్ బావెట్‌కు తీసు కెళ్లారు. అది టవర్‌లతో కూడిన పెద్ద కాంపౌండ్. నన్ను ఇతర భారతీయులతో కలిసి టవర్ సిలో ఉంచారు. అమ్మాయిల నకిలీ సోషల్ మీడియా ప్రొఫైల్‌లను సృష్టించడానికి, ఉపయోగించడానికి తెలుగు, ఇతర భాషల్లో మాకు పది రోజుల శిక్షణ ఇచ్చారని ప్రకాశ్ చెప్పాడు.. తీసుకెళ్లితన తర్వాత చీకటి గదిలో ఉంచి వారం రోజుల పాటు చిత్రహింసలకు గురిచేశారని.. అనారోగ్యానికి గురైనప్పుడు వారు తనను బయటకు తీసు కెళ్లినప్పటికీ, స్కాం చేయమని బలవంతం చేశారన్నారు.

# రాఖీల మురిపెం! పెద్దపల్లి టూ ఫారిన్

పెద్దపల్లి: రక్షాబంధన్.. అన్నాచెల్లెళ్లు.. అక్కాతమ్ముళ్లు.. సంబురంగా జరుపుకునే పండగ. ఆత్మీయత అనురాగాలను ప్రస్ఫుటం చేసేందుకు చిహ్నం రాఖీ. ఎవరి స్థాయి బట్టీ వారు రాఖీలు కొనుగోలు చేస్తారు. లండన్‌లోని ఎస్.మార్ట్‌లో ఎస్ఆర్ఆర్ రాఖీలను విక్రయిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ నుంచి పెద్దపల్లికి రాఖీల కోసం వ్యాపారులు వస్తుంటారు.



**పది పైసల నుంచి...**

ఇక్కడ తయారు అవుతున్న రాఖీలు పది పైసల నుంచి 400 ధరకు లభిస్తున్నాయి. సుమారు 43 వేల రకాల రాఖీలను తయారు చేసి విక్రయిస్తున్నారు. బార్ కోడింగ్ పద్ధతిలో బిల్లింగ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లోని దుకాణాల్లో విక్రయించేందుకు ఈ ఏడాది పెద్ద ఎత్తున అక్కడి వ్యాపారులు పెద్దపల్లి రాఖీలను కొనుగోలు చేశారు. గతంలో 10కి దొరికే రాఖీలు ప్రస్తుతం 2కే దొరుకుతున్నాయి.

**2000 మందికి ఉపాధి...**

పెద్దపల్లి కేంద్రంగా తయారవుతున్న రాఖీల వల్ల సుమారు రెండు వేల మందికి ఉపాధి లభిస్తోంది. ఒక్కో మహిళ రోజుకు 300 నుండి 750 వరకు సంపాదిస్తున్నారు. ఒక చిన్న పరిశ్రమలా రాఖీలను ఉత్పత్తి చేస్తున్నారు.

**ధర తగ్గింది.. ఉపాధి పెరిగింది...**

పెద్దపల్లిలో రాఖీ తయారీ కేంద్రం నెలకొల్పడంతో గతంలో కంటే 80 శాతం ధరలు తగ్గాయి. ఎస్ఆర్ఆర్ సీజన్ సెంటర్‌లో హోల్‌సెల్, రిటైల్‌లో రాఖీలు విక్రయిస్తున్నాం. ఇతర రాష్ట్రాల నుంచి ముడిసరుకులు తీసుకువచ్చి రాఖీలు తయారు చేయడంతో ఈ

రకరకాల రాఖీలు కొనడానికి ఆడ పిల్లలు ఆసక్తి చూపుతారు. అయితే.. ఎంతో చూడముచ్చటైన రాఖీలు తెలంగాణలోని పెద్దపల్లిలో తయారు చేస్తున్నారంటే నమ్మరేమో. అవును.. ఇక్కడ తయారయ్యే రాఖీలకు పెద్ద ఎత్తున డిమాండ్? ఉంది. తక్కువ ధర, అనేక రకాల రాఖీలు ఉండడంతో ఆర్డర్లమీద ఆర్డర్లు వస్తునాయి. అందుకే.. ఇక్కడి నుంచి విదేశాలకు కూడా రాఖీలను ఎగుమతి చేస్తున్నారు.



రక్షాబంధన్ వచ్చిందంటే రాఖీలకు గిరాకీ పెరుగుతుంది. పదేళ్ల క్రితం వరకూ కోల్?కతా, రాజస్థాన్ నుంచి రాఖీలు దిగుమతి అయ్యేవి. అక్కడి డీలర్లు ఎంత ధర చెప్తే.. అంతకు కొనాల్సిన పరిస్థితులు ఉండేవి. ప్రస్తుతం మన దగ్గరే రాఖీలు తయారు చేస్తుండడంతో ధరల కోసం డిమాండ్? చేయాల్సిన పరిస్థితి లేదు. అతి తక్కువ ధరకే పెద్దపల్లిలోని తయారవుతున్న అనేక రకాల రాఖీలు రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయి.

ఏపీ, తెలంగాణలో రాఖీలు తయారు చేసే ఏకైక కేంద్రం పెద్దపల్లి కావడంతో డిమాండ్? కూడా అదే స్థాయిలో ఉంది. తొమ్మిదేళ్ల కిందట పెద్దపల్లిలోని ఎస్ఆర్ఆర్ రాఖీ తయారీ కేంద్రాన్ని ఇల్లందుల కృష్ణమూర్తి ఏర్పాటు చేశారు. అనేక డిజైన్లలో తయారీ చేసి విక్రయిస్తున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో రాఖీలు ఇక్కడ మాత్రమే తయారు చేస్తున్నారు. ఇక్కడి నుంచి రెండు రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు. అలాగే ఛత్తీస్?గఢ్?, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, ఒడిశా, హర్యానా, రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలతోపాటు అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా దేశాలకు పెద్దపల్లిలో తయారైన రాఖీలు సరఫరా అవుతున్నాయి.

ప్రాంతంలోని మూడు వేల మందికిపైగా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నాం. జనవరి నుంచి ఆగస్టు వరకు 8 నెలలపాటు ఇట్లా ఉపాధి అవకాశాలు ఉంటాయి. వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో మహిళలకు రాఖీల తయారీపై ఉచిత శిక్షణ ఇప్పిస్తాం. గతంలో కలకత్తా నుంచి తెచ్చి రాఖీలను విక్రయించే వాళ్లం. ఇప్పుడు 12 రాష్ట్రాలకు సరఫరా చేస్తుండడం సంతోషంగా ఉంది. రాబోయే ఏడాది దేశంలోని 29 రాష్ట్రాలకు రాఖీలను సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం.

## సాగునీటి ప్రాజెక్టులపై కేంద్రానికి సుప్రీం కీలక ఆదేశాలు



హైదరాబాద్: కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలోని సాగు నీటి ప్రాజెక్టులను కెఆర్ఎంబి పరిధిలోకి తీసుకొచ్చే అంశంపై ఆగస్టు 20లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అనుమతులు లేకుండా శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాలను విద్యుత్ ఉత్పత్తి సహా ఇతర అవసరాలకు వాడేస్తున్నారంటూ ఎపి ప్రభుత్వం గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ప్రాజెక్టులను కెఆర్ఎంబి పరిధిలోకి తేవాలని ఎపి సర్కార్ కోరుతుండగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు నిరాకరిస్తోంది.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com